## కేంద్ర భారీపరిశ్రమలశాఖ మంత్రి హెచ్‌డి కుమారస్వామిని కలిసిన చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త:**
వికారాబాద్ జిల్లా తాండూర్ లోని సిసిఐలో నెలకొన్న అనేక సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం పార్లమెంటులో కేంద్ర భారీపరిశ్రమల శాఖ మంత్రి హెచ్‌డి.కుమారస్వామిని చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి కలిసి వినతిపత్రం సమర్పించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సీసీఐలో నెలకొన్న సమస్యలు పరిష్కరించడంతో పాటు ఉత్పత్తి గణనీయంగా పడిపోవడం జరిగిందని, ఉత్పత్తిని మరింత ఎక్కువగా పెంచాలని కోరడం జరిగిందని తెలిపారు. సీసీఐ కార్మికులకు, వారి కుటుంబాల కోసం ఈ ప్రాంతంలో ఈఎస్ఐ ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని, ఉద్యోగులకు సంబంధించిన ఇతర సమస్యలను పరిష్కరించి సీసీఐని మరింత బలోపేతం చేయాలని కేంద్రమంత్రిని విజ్ఞప్తి చేశారు. దీనికి కేంద్ర మంత్రి సిహెచ్‌డి కుమారస్వామి సానుకూలంగా స్పందించినట్లు ఆయన తెలిపారు.

## ఎయిర్‌టెల్ టవర్ నిర్మాణ పనులను నిలిపివేయాలి

**శామీర్‌పేట, డిసెంబరు 10, ప్రభాతవార్త:** తూంకుంటలోని జానకి ఎన్‌క్లేవ్ కాలనీలో ఎయిర్‌టెల్ టవర్ నిర్మాణపనులు చేపడుతున్నారని, దీంతో కాలనీవాసులకు ఆరోగ్యపరంగా ఇబ్బందులు ఏర్పడతాయని వెంటనే ఆ ఎయిర్‌టెల్ టవర్ నిర్మాణపనులను నిలిపివేయాలని కాలనీవాసులు తూంకుంట మున్సిపల్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. మంగళవారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీ పరిధిలోని తూంకుంటలో జానకి ఎన్‌క్లేవ్ కాలనీలో ఎయిర్‌టెల్ టవర్ నిర్మాణ పనులు చేపట్టటానికి మెటీరియల్ వేస్తున్నారని వెంటనే ఆ పనులు నిలిపివేయాలని పలువురు కాలనీవాసులు వచ్చి మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో ముఖ్యంగా చిన్నపిల్లలకు, గర్భిణీస్త్రీలకు, టవర్ రేడియేషన్ ప్రభావం ఉంటుందని, భయంకర వ్యాదులకు గురికావలసి వస్తుందని వెంటనే ఆ పనులను నిలిపివేయాలని మున్సిపల్ ఆఫీస్‌లో కాలనీవాసులు ఫిర్యాదుచేశారు. మానవతాదృక్పథంతో కమిషనర్, సంబంధిత అధికారులు స్పందించి టవర్ నిర్మాణపనులను నిలిపివేయాలని వారు కోరారు.

## సమగ్రశిక్ష ఉద్యోగులను ప్రభుత్వం రెగ్యులర్ చేయాలి



జిల్లా కలెక్టరేట్ ప్రాంగణం ముందు ఉద్యోగులు సమ్మెలో భాగంగా ధర్నా చేసిన దృశ్యం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, డిసెంబరు 10, ప్రభాతవార్త:** సమగ్ర శిక్ష (సర్వశిక్ష అభియాన్) ఉద్యోగులను రాష్ట్ర ప్రభుత్వం రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ మేడ్చల్ జిల్లా సమగ్ర శిక్ష ఉద్యోగులు ధర్నా చేశారు. మంగళవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ముందు సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని, క్రమబద్ధీకరణ చేయాలని డిమాండ్‌చేస్తూ సమ్మెలో భాగంగా ధర్నా చేస్తూ నినాదాలు చేశారు. గత పదిహేను సంవత్సరాలుగా విద్యాశాఖ సర్వశిక్ష అభియాన్ సమగ్రశిక్షలో ఉద్యోగులుగా రోస్టర్ విధానంగ ఎంపికై నియమితులై విధులు నిర్వహిస్తున్నామని ఉద్యోగులు అన్నారు. గత పదిహేను సంవత్సరాల నుంచి చాలీచాలని జీతాలతో ఉద్యోగం చేస్తున్నామని వారు ఆందోళన వ్యక్తం చేశారు. గత పదేళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వం రెగ్యులర్ చేస్తామని చేయలేదని, గత ఏడాదిలో ఎన్నికల ముందు సమగ్ర శిక్ష ఉద్యోగులకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన వందరోజుల్లో సమస్యలను తీరుస్తామని, పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం సైతం ఏడాది పూర్తి చేసుకున్నందున ఇకనైనా సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా సమగ్ర శిక్ష ఉద్యోగులసంఘం జిల్లా అధ్యక్షులు ఫణి కుమార్, ఉపాధ్యక్షులు దేదీప్య, కోశాధికారి మల్లేశ్, కంప్యూటర్ ఆపరేటర్ల నాయకులు, ఎంఐఎస్ నాయకురాలు, సిఆర్‌పి నాయకులు, ఐఇఆర్‌పి నాయకులు, పిటిఐల నాయకురాలు, మెసెంజర్స్ నాయకులు, కంప్యూటర్ ఆపరేటర్లు, ఎంఐఎస్‌లు, సిఆర్‌పిలు, ఐఇఆర్‌పిలు, కేర్‌గివర్‌లు, పిటిఐలు, మెసెంజర్లు, తదితరులు పాల్గొన్నారు.

## హైకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తికి ఘనస్వాగతం



ఎస్సీ ఉపకులాల సభ్యుల వద్ద ఫిర్యాదులను స్వీకరించిన షమీమ్ అక్తర్

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదరాబాద్, డిసెంబరు 10, ప్రభాతవార్త:** ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని షెడ్యూల్డ్ కులాల(ఎస్సీ) ఉపవర్గీకరణపై అధ్యయనం చేసేందుకు తెలంగాణ హైకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి డాక్టర్ షమీమ్ అక్తర్ నేతృత్వంలోని ఏకసభ్య కమిషన్ మంగళవారం రంగారెడ్డి జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంకు చేరుకున్నారు. ఈ సందర్భంగా కమిషన్ షెడ్యూల్డ్‌కులాల ఉపవర్గీకరణకు సంబంధించి షెడ్యూల్డ్‌కులాల వారు డాక్టర్ షమీమ్ అక్తర్‌కు ఫిర్యాదులను సమర్పించడం జరిగింది. మాలలు, మాదిగలు, జంగములు, చిందులు, బేడబుడగ జంగములు, బైండ్ల, మంగలతో పాటు వివిధ వర్గాల ప్రతినిధులు డా.అక్తర్‌కు ఫిర్యాదులను సమర్పించి షెడ్యూల్డ్ కులాల ఉపవర్గీకరణపై తమ అభిప్రాయాలను పంచుకున్నారు. ఈసమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్, రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల అడిషనల్ డైరెక్టర్ శ్రీధర్, జిల్లా సోషల్ వెల్ఫేర్ అధికారి రామారావ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం తెలంగాణ హైకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి డాక్టర్ షమీమ్ అక్తర్ నేతృత్వంలోని ఏకసభ్య కమిషన్ రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం పోచారం గ్రామంలోని ఎస్‌సి కాలనీ సందర్శించి అక్కడి వారితో మాట్లాడి వారి స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు.

## తప్పనిసరిగా మరుగుదొడ్లు వినియోగించాలి

**వికారాబాద్, డిసెంబరు 10, ప్రభాతవార్త:** గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు వ్యక్తిగత మరుగుదొడ్లు వినియోగించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ సూచించారు. మంగళవారం "స్వచ్ఛ భారత్ మిషన్" మానవహక్కుల దినోత్సవం సంబంధిత అధికారులు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్యతిథిగా మాజరై మాట్లాడారు. నవంబర్ 14 నుంచి డిసెంబర్ 10వ తేదీ వరకు జిల్లా లోని ప్రతీ గ్రామపంచాయతీలో రోజువారీ కార్యక్రమాలు నిర్వహించుకోవడం జరిగిందని, అన్ని గ్రామపంచాయతీలలో గ్రామస్థులకు మరుగుదొడ్ల వినియోగం పై అవగాహన సదస్సులు, సమావేశములు నిర్వహించి అవగాహన కల్పించిన అధికారులను ఆయన అభినందించారు. మరుగుదొడ్లు, ఇంకుడు గుంతల నిర్మాణ పనులకు ప్రణాళికలు తయారుచేయడం జరిగిందని తెలిపారు. "వరల్డ్ టాయిలెట్ డే" సందర్భంగా వికారాబాద్ జిల్లాను ఉత్తమ "స్వచ్ఛ భారత్ మిషన్" (గ్రామీన్) జిల్లాగా రూపొందించాలని కలెక్టర్ తెలిపారు.

## పంచాయతీ ఎన్నికలకు పోలింగ్ కేంద్రాల గుర్తింపు



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్

**వికారాబాద్, డిసెంబరు 10, ప్రభాతవార్త:** గ్రామపంచాయతీలలో ఎన్నికల కోసం జిల్లాలో 4,982 పోలింగ్ కేంద్రాలను గుర్తించినట్లు అదనపు కలెక్టర్ సుధీర్ తెలిపారు. పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ కేంద్రాల అంశంపై మంగళవారం జిల్లా స్థాయిలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో తన ఛాంబర్ లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో మొత్తం 585 గ్రామ పంచాయతీలలోని 4,982 వార్డులకు గా ను, పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మొత్తం 4,982 పోలింగ్ కేంద్రాలను గుర్తించినట్లు ఆయన తెలిపారు. వీటిలో 200 లోపల ఓటర్లు ఉన్న పోలింగ్ కేంద్రాలు 4,129 ఉన్నాయని, 201-400 మధ్య ఓటర్లు ఉన్న పోలింగ్ కేంద్రాలు 796 ఉన్నాయని, 401- 650 పైన ఓటర్లు ఉన్న పోలింగ్ కేంద్రాలు 57 ఉన్నాయని పేర్కొన్నారు. పోలింగ్ కేంద్రాల విషయంలో ఏవైనా అభ్యంతరాలు ఉంటే తెలుపమని రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు. డిసెంబర్ 12వ తేదీన ఎంపీడీఓల ఆధ్వర్యంలో మండల స్థాయిలో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశం నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి జయసుధ, రాజకీయ పార్టీల ప్రతినిధులు, పాల్గొన్నారు.



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## విద్యార్థుల ఘర్షణపై పిఎస్‌లో ఫిర్యాదుతో ధర్నా

**ఘట్‌కేసర్, డిసెంబరు 10, ప్రభాతవార్త:**
ఘట్‌కేసర్ మున్సిపల్ అవుషాపూర్ సమీపంలోని ఆల్ఫోఫోర్స్ విద్యాసంస్థలో మంగళవారం ఎస్ఎఫ్ఐ నాయకులు ఆందోళన చేశారు. విద్యార్థుల మధ్య గొడవ జరిగితే తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వకుండా కళాశాల అధ్యాపకులు పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లడంపై ధర్నాకు దిగారు.

ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధానకార్యదర్శి రాథోడ్ సంతోష్ వచ్చి ఆందోళన నిర్వహించి మాట్లాడుతూ ఆల్ఫోఫోర్స్ విద్యాసంస్థ తక్కువ ఫీజులంటూ ఎక్కువ దోచుకుంటున్నారని ఆరోపించారు. విద్యార్థులలో క్రమశిక్షణ తప్పడంపై తల్లిదండ్రులను పిలిచి మాట్లాడాలి గాని పోలీస్‌స్టేషన్‌కు తీసుకువెళ్లి వారి జీవితాలతో ఆటలాడుకుంటున్నారని యాజమాన్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్ఎఫ్ఐ నాయకులు అనిల్, శివ, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్-2 పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లాకలెక్టర్ సి.నారాయణరెడ్డి

**వికారాబాద్, డిసెంబరు 10, ప్రభాతవార్త:**
గ్రూప్-2 పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని సమావేశమందిరంలో డిసెంబర్ 15,16 తేదీల్లో నిర్వహించే గ్రూప్-2 పరీక్షల నిర్వహణపై చీఫ్ సూపరింటెండెంట్‌లు, రూట్ ఆఫీసర్స్, ఇన్విజిలేటర్‌లతో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. జిల్లాలో డిసెంబర్ 15,16 తేదీల్లో గ్రూప్-2 పరీక్షలు నిర్వహించేందుకు 30 పరీక్షాకేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వికారాబాద్ రీజినల్ పరిధిలో 19, తాండూర్ రీజినల్‌లో 11 పరీక్షాకేంద్రాలలో మొత్తం 10,381 అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నట్లు ఆయన తెలిపారు. వికారాబాద్ మండలంలో 14 పరీక్షాకేంద్రాలు, పూడూరు మండలంలో 1, పరిగి మండలంలో 4, తాండూర్ మండలంలో 11 పరీక్షాకేంద్రాల్లో నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. పరీక్షల నిర్వహణకు సంబంధించి ఇన్విజిలేటర్‌లు, శాఖాపరమైన అధికారులు, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను నియమించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్ష పత్రాలను తీసుకువెళ్లేందుకు బందోబస్తు, ఎస్కార్ట్‌లతో తీసుకెళ్లేందుకు ఏర్పాట్లను చేసుకోవాలని అధికారులకు సూచించారు. పరీక్షాకేంద్రాల పరిసరాల్లో 144 సెక్షన్ విధించనున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలో గ్రూప్ 2, పరీక్షల నిర్వహణకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. జిల్లావ్యాప్తంగా (30) పరీక్షా కేంద్రాల ఏర్పాటు చేయడం జరిగిందని, 10,381 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరవుతున్నారని, డిసెంబర్ 15వ తేదీ ఉదయం 10 గంటల నుండి 12.30 గంటల వరకు, మధ్యాహ్నం 3గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు, డిసెంబర్ 16న ఉదయం 10 గంటల నుండి 12.30 గంటల వరకు, మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 5.30 గంటల వరకు నాలుగు దఫాలుగా పరీక్షలు జరుగుతాయని వివరించారు. పరీక్షాకేంద్రంలోకి తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సూచనల ప్రకారం అభ్యర్థులు మొబైల్ ఫోన్స్, ఎలక్ట్రానిక్స్ వస్తువులతో రాకూడదని, పరీక్షాకేంద్రాల వద్ద 144, సెక్షన్ విధించి, రక్షణ చర్యలు తీసుకుని, ఆప్రాంతంలో జిరాక్స్ సెంటర్లను మూసివేయనున్నట్లు తెలిపారు, పరీక్షా కేంద్రాలలో విద్యుత్ సదుపాయం సరిచూసుకోవాలని, టాయిలెట్స్, త్రాగునీరు, అన్ని మౌలిక వసతులు కల్పించాలని సంబంధిత సెంటర్ నిర్వాహకులకు సూచించారు. పరీక్షాకేంద్రాల వద్ద వైద్యశిబిరాలు ఏర్పాటు చేయాలని, విద్యుత్ అంతరాయం లేకుండా సంబంధిత అధికారులు ముందస్తుచర్యలు తీసుకోవాలన్నారు. కేంద్రాల వద్ద శానిటేషన్ జరపాలని, పరీక్షాసమయాలలో అభ్యర్థుల సౌకర్యార్థం బస్సుల సమయాలను మార్చాలని సూచించారు. పరీక్షల దృష్ట్యా ప్రజావాణి రద్దు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ టి.వి.హనుమంతరావు, అదనపు కలెక్టర్‌లు లింగ్యానాయక్, సుధీర్, ఆర్డీఓ వాసుచంద్ర, పబ్లిక్ సర్వీస్ రీజినల్ కోఆర్డినేటర్‌లు నరేంద్రకుమార్, అరవింద్‌రెడ్డి, సెక్షన్ సూపరింటెండెంట్, తహసీల్దార్లు, గ్రూప్ 2 పరీక్షల ప్రత్యేకాధికారులు, చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్మెంట్ ఆఫీసర్స్ తదితరులు పాల్గొన్నారు.

**రంగారెడ్డి జిల్లా కార్యాలయంలో...**

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదరాబాద్, డిసెంబరు 10, ప్రభాతవార్త:** ఈనెల 15,16మ తేదీలలో జరిగే గ్రూపు 2 పరీక్షల నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లాకలెక్టర్ సి.నారాయణరెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో పోలీస్ నోడల్ అధికారులు, అన్ని శాఖల అధికారులతో గ్రూపు 2 పరీక్ష నిర్వహణపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈనెల 15న రెండుపేపర్లు ఉంటాయని ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు మొదటిపేపర్ ఉంటుందన్నారు. రెండవపేపర్ మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 5:30 గంటల వరకు రెండోపేపర్ నిర్వహించడం జరుగుతుందని, రెండోరోజు 16న మొదటి పేపర్ ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు మొదటిపేపర్ ఉంటుందన్నారు. రెండవపేపర్ మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 5:30 గంటల వరకు రెండోపేపర్ నిర్వహించడం జరుగుతుందన్నారు. అభ్యర్థులను పరీక్షకు ఉదయం 8:30 గంటల నుండి 9:30 గంటల వరకు పరీక్షాకేంద్రాల్లో అనుమతిస్తారని, 9:30 గంటల తర్వాత గేట్లు మూసివేయబడుతాయని, ఆలస్యంగా వస్తే అభ్యర్థులను అనుమతించరని తెలియజేశారు. పోలీస్ నోడల్ అధికారులు, చీఫ్ సూపరింటెండెంట్‌లు, డిపార్ట్‌మెంట్ అధికారులు తమవిధులను సక్రమంగా నిర్వహించాలని కోరారు. ఈ గ్రూపు 2 పరీక్షకు జిల్లాలో 90 పరీక్షా కేంద్రాల్లో 56883 మంది అభ్యర్థులు రాస్తున్నారని తెలిపారు. పరీక్ష నిర్వహణలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తగా నిర్వహించాలని, పోలీస్ నోడల్ అధికారులను ఆదేశించారు. ఈసమావేశంలో అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్, నోడల్ అధికారులు, రీజినల్ కో ఆర్డినేటర్లు, రూట్ ఆఫీసర్లు, ఇతర నోడల్ అధికారులు, డిపార్ట్‌మెంట్ అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. మౌలిక వసతులు కల్పించాలని ఆదేశించారు.

## ఒత్తిళ్ళకు లొంగకుండా ఇందిరమ్మ ఇళ్లకు సర్వే

జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్త



కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్త

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, డిసెంబరు 10, ప్రభాతవార్త:**
రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ఎలాంటి ఒత్తిడిలకు లొంగకుండ ఇందరమ్మ ఇళ్ల కోసం సర్వే నిర్వహించాలని, క్షేత్రస్థాయిలో పర్యటించి లబ్దిదారుల ఎంపిక పారదర్శకంగ నిర్వహించాలని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్త సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ హాల్‌లో మున్సిపల్ కమిషనర్లకు, వార్డు అధికారులకు, సిబ్బందికి ఇందిరమ్మ ఇళ్ల కోసం మొబైల్ ఆప్‌పై సంపూర్ణ అవగాహనకు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగ పాల్గొన్న జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్త మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తులను ఆప్‌లో అప్‌లోడ్ చేసి క్షేత్రస్థాయిలో పర్యటించి పారదర్శకంగ దరఖాస్తులను పరిశీలించి ఎంపిక చేయాల్సి ఉంటుందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల ఆప్‌పై అధికారులు, సిబ్బంది పూర్తి అవగాహన పొందాలని తద్వారా సర్వే నిర్వహించాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇందిరమ్మ ఇళ్ల మొబైల్ ఆప్‌లో సర్వే చేపట్టాలని ఆమె సూచించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో జిల్లా నోడల్ అధికారి వై.శ్రీనివాస్‌మూర్తి, హౌసింగ్ డిఇలు భగవంతరావు, కారినాల్, అశోక్‌కుమార్, ఎఇలు అల్లాబి, సుభాష్‌రెడ్డి, హౌసింగ్ కోఆర్డినేటర్ జి.ప్రవీణ్, ఇడిఎం భానుప్రకాశ్, యాదవరెడ్డి తదితరులు ఇందిరమ్మ ఇళ్ల ఆప్‌పై అధికారులు, సిబ్బందికి అవగాహన కల్పించారు.

## విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించిన న్యాయమూర్తి




చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న న్యాయమూర్తి డి.బి.శీతల్

**వికారాబాద్ రూరల్, డిసెంబరు 10, ప్రభాతవార్త:** ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా మంగళవారం చట్టాలపై అవగాహన సదస్సును వికారాబాద్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో భృంగీ ఇంటర్నేషనల్ స్కూల్‌లో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యతిథిగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జి డి.బి.శీతల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ, బాల్య వివాహాల గురించి, బాల కార్మిక వ్యవస్థ గురించి న్యాయ సేవాధికార సంస్థ కార్యకలాపాల వలన కలిగే ప్రయోజనాల గురించి విద్యార్థులకు వివరించారు. మానవ హక్కుల గురించి సమాజంలో మనం పోషించవలసిన బాధ్యతల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి డాక్టర్ ఎ.చంద్రశేఖర్, న్యాయ సేవాధికార సంస్థ చీఫ్ డిఫెన్స్ కౌన్సిల్ టి.వెంకటేష్, న్యాయ సేవాధికార సంస్థ డిఫెన్స్ కౌన్సిల్ ఎం.శ్రీనివాస్, సీనియర్ న్యాయవాది మాధవరెడ్డి, కొడంగల్ ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ చంద్రప్రియ, భృంగి ఇంటర్నేషనల్ స్కూల్ ప్రిన్సిపాల్ రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## గురుకులం అభివృద్ధికి ప్రత్యేక నిధులు



శంకుస్థాపన చేస్తున్న మంత్రి శ్రీధర్‌బాబు

**ఘట్‌కేసర్, డిసెంబరు 10, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ గురుకుల్‌లో మంగళవారం రాష్ట్ర ఐటీ, అసెంబ్లీ వ్యవహారాలశాఖ మంత్రి డి.శ్రీధర్‌బాబు కళాశాల తరగతి అదనపు గదుల నిర్మాణానికి ప్రభుత్వవిప్ మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే మల్లారెడ్డిలతో కలిసి శంకుస్థాపన చేశారు. గురుకుల్‌లో విద్యార్థులకు తరగతిగదులు లేక ఇబ్బందులు పడుతుండటంతో ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం జిల్లా ఇంచార్జ్ మంత్రి ద్వారా కోటిన్నర రుపాయలను మంజూరు చేయగా శిలాఫలకాన్ని ఆవిష్కరించి మంత్రి భూమిపూజ చేశారు. ఈసందర్భంగా గురుకుల్ అభివృద్ధికి నిధులు కేటాయించాలని మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరియాదవ్ మంత్రికి వినతిపత్రం అందజేశారు. అనంతరం గురుకుల్ మైదానంలో మంత్రి శ్రీధర్‌బాబు, ప్రభుత్వవిప్ పట్నం మహేందర్‌రెడ్డితో కలిసి పతాకావిష్కరణ గావించి సిఎం కప్ పోటీలను ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ గౌతమ్‌పొట్రు, అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, కీసర ఆర్‌డిఓ సైదులు, మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి, మాజీ జడ్పీచైర్మన్ మలిపెద్ది శరత్‌చంద్రారెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్, డిసిసి అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లిపావని, జంగయ్యయాదవ్, సల్లూరి నాగజ్యోతి నర్సింగ్‌రావు, బర్ల శశికళ దేవేందర్, కుతాడి రవీందర్, మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరియాదవ్, గడ్డిఅన్నారం ఎఎంసీ డైరెక్టర్ చిల్కూరి మచ్చేందర్‌రెడ్డి, మాజీ ఎంపిటిసిలు సగ్గు అనిత, కందులకుమార్, బిబ్లాక్ అధ్యక్షులు వేముల మహేశ్‌గౌడ్, డిసిసి కార్యదర్శి ఉల్లి ఆంజనేయులు, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు మామిండ్ల ముత్యాలుయాదవ్, ప్రధానకార్యదర్శి బర్ల రాధాకృష్ణ, మాజీ వార్డుసభ్యులు పాల్గొన్నారు.

## మేడ్చల్‌లో గంజాయి పట్టివేత

**మేడ్చల్, డిసెంబరు 10, ప్రభాతవార్త:** బస్సులో ప్రయాణిస్తున్న వ్యక్తి వద్ద గంజాయిని పట్టుకున్న సంఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. వివరాల ప్రకారం విశ్వసనీయ సమాచారం మేరకు బస్సులో గంజాయి సరఫరా అవుతున్నదని తెలుసుకున్న నార్కోటిక్ అధికారులు మంగళవారం మేడ్చల్ బస్ డిపోలో బస్సు దిగిన ఓ వ్యక్తిని ఆపి విచారించారు. అతని వద్ద నుండి అధికారులు 600 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకుని, అతనిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## మహిళపై హత్యాయత్నం

**పూడూరు, డిసెంబరు 10, ప్రభాతవార్త:** గుర్తు తెలియని దుండగులు ఓ మహిళ గొంతుకోసి హత్యాయత్నానికి పాల్పడిన సంఘటన వికారాబాద్ జిల్లా పూడూరు మండలం పరిధిలోని మన్నెగూడ సమీపంలో చోటుచేసుకుంది. చెన్‌గోముల్ ఎస్ఐ మధుసూధన్‌రెడ్డి కథనం ప్రకారం, కాటేదాన్ బండ్లగూడ, చంద్రాయణగుట్ట, హైద్రాబాద్‌కు చెందిన బీబీఫాతిమా సుమారు (38) వయస్సు గల మహిళకు అదేప్రాంతానికి చెందిన రాజు అనేవ్యక్తి పని చూయిస్తానని చెప్పి సోమవారం రాత్రి మన్నెగూడ తీసుకొచ్చాడు. అంతలోనే ఏమి జరిగిందో ఏమోకాని మంగళవారం ఉదయం సదరు మహిళ తన గొంతుకోశారు అని సైగచేస్తూ మన్నెగూడ చౌరస్తాలో మూర్ఛపోయింది. ఈ విషయం తెలుసుకున్న చెన్‌గోముల్ పోలీసులు గాయపడిన మహిళను చికిత్సనిమిత్తం అంబులెన్స్‌లో ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యులు కోఠిలోని ఇఎన్‌టి ఆసుపత్రికి సిఫార్సు చేశారు. ప్రస్తుతం సదరు మహిళ ఇఎన్‌టిలో చికిత్స పొందుతోంది. జరిగిన దాడి విషయంపై బాధిత మహిళను ఆరాతీయగా తనది హైద్రాబాద్ అని, పని చూపిస్తానని రాజు అనే వ్యక్తి తీసుకొచ్చాడు అని చెప్పి మూర్ఛపోయినట్లు ఎస్ఐ వివరించారు. ప్రస్తుతం పరారీలో ఉన్న రాజు కోసం చెన్‌గోముల్ పోలీసులు గాలిస్తున్నారు. పూర్తి వివరాలు గాయపడ్డ మహిళ కోలుకున్నాకే తెలిసే అవకాశం ఉందని, దర్యాప్తులో భాగంగా హైద్రాబాద్‌లోని ఆసుపత్రికి వెళుతున్నట్లు తెలిపారు.

## మూడుచింతలపల్లిలో చైన్‌స్నాచింగ్

**శామీర్‌పేట, డిసెంబరు 10, ప్రభాతవార్త:** మూడుచింతలపల్లి గ్రామంలో వ్యవసాయ పొలం నుంచి వస్తున్న ఓ మహిళ మెడ నుంచి గుర్తు తెలియని దుండగులు బైక్‌పై వచ్చి బంగారు పుస్తెలతాడును చోరీ చేసి పారిపోయినట్లు బాధితులు తెలిపారు. మంగళవారం మధ్యాహ్నం శామీర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని మూడుచింతలపల్లిలోని వ్యవసాయ పొలంకు వెళ్లి వస్తున్న మహిళ మెడ నుంచి బంగారు పుస్తెల తాడును చైన్‌స్నాచర్లు బైక్‌పై వచ్చి చోరీ చేసి పారిపోయారు. స్థానికుల, పోలీసుల కథనం ప్రకారం మూడుచింతలపల్లి గ్రామానికి చెందిన అత్తెల్లి బసవమ్మ గ్రామ సమీపంలోని వ్యవసాయ పొలంవద్దకు వెళ్లి వస్తుండగా గుర్తు తెలియని ఇద్దరు దుండగులు బైక్‌పై వచ్చి ఆమె మెడలో ఉన్న 4 తులాల బంగారు పుస్తెలతాడును లాక్కెళ్లటం, ఆమె వారితో ప్రతిఘటించటంతో పుస్తెలతాడులోని కొంతభాగం ఆమె చేతిలోకి వచ్చినట్లు వివరించారు. ఆమె అరుపులు కేకలతో దుండగులు పారిపోయినట్లు పేర్కొన్నారు. స్థానికులు గమనించి శామీర్‌పేట పోలీసులకు సమాచారం అందించటంతో వెంటనే సంఘటన స్థలానికి పోలీసులు చేరుకుని విచారణ చేపట్టి పూర్తి వివరాలు సేకరించారు. శామీర్‌పేట పోలీస్ ఇన్స్‌పెక్టర్ శ్రీనాథ్ పర్యవేక్షణలో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## బకాయిలను విడుదల చేయాలి

**దుద్యాల, డిసెంబరు 10, ప్రభాతవార్త:** గత కొన్ని సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని బిసి సంఘం నాయకులు మన్నె బస్వరాజ్, బలరాం దుద్యాల్ తహసీల్దార్ కిషన్‌నాయక్‌కి మంగళవారం వినతిపత్రం అందజేశారు. రాష్ట్రంలో వేలాదిమంది విద్యార్థులు కళాశాలల్లో చదువు పూర్తిచేసి ధ్రువపత్రాల కొరకు కళాశాలల చుట్టూ తిరుగుతున్నా ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయక పోవడంతో కళాశాల యాజమాన్యాలు ధ్రువపత్రాలు ఇవ్వడంలేదని పేర్కొ న్నారు. కొన్ని సంవత్సరాలుగా స్కాలర్‌షిప్ సైతం మంజూరుచేయడం లేదని, రాష్ట్రంలో 16 లక్షల 75 వేల మంది విద్యార్థులు స్కాలర్‌షిప్‌ల కొరకు ఎదురు చూస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. బిసి గురుకుల పాఠశాలలకు, బిసి కళాశాలలకు వెంటనే సొంతభవనాలు నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జాతీయ బిసి సంక్షేమసంఘం అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య పిలుపు మేరకు తహసీల్దార్, ఆర్డీవో, కలెక్టర్‌లకు వినతిపత్రాలను ఇచ్చే కార్యక్రమాన్ని చేపట్టినట్లు వారు తెలిపారు.

## క్రీడలు శారీరక మానసిక ఉల్లాసాన్ని పెంచుతాయి



బహుమతులు అందిస్తున్న విజయకుమార్‌రెడ్డి, అధికారుల

దోమ.డిసెంబర్ 10 ప్రభాతవార్త.క్రీడలతో మానసిక శారీరక ఉల్లాసాన్ని పెంచుతాయనిదోమమండలకాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు మాలి విజయ కుమార్‌రెడ్డి అన్నారు.దోమ మండల కేంద్రములో రెండు రోజులుగా సిఎం కప్ మండల స్థాయి పోటిలు నిర్వహించగా ముఖ్య అతిదిగా హాజరయ్యి గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు.ఈ సందర్భముగఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఆటపోటిలలో పాల్గొనేందుకు ప్రాదాన్యత ఇవ్వాలని సూచించారు.ఆటపోటిల్లో గెలుపొంది పాఠశాలకు,మండలానికి పేరు తీసుకురావాలని అన్నారు.మండలములోని10 పాఠశాలలకు చెందిన విద్యార్థులు క్రీడల్లో పాల్గొన్నారు.వాలీబాల్‌లో బాలుర విభాగం అయినాపూర్‌దోమ ఉన్నత పాఠశాల విద్యార్థులు రన్నర్ విన్నర్‌గా నిలిచారు.బాలికల విభాగంలో దోమ,మోత్కూర్‌పాఠశాల విద్యార్థులు నిలిచారు.కబడ్డిలో మోత్కూర్,దోమ పాఠశాల విద్యార్థులు, కోకోలో బాలురవిభాగంలో దిర్సంపల్లి, దాదాపూర్,బాలికల విభాగంలో దిర్సంపల్లి, మోత్కూర్, పాఠశాల విద్యార్థులు ప్రథమ,ద్వితీయ స్థానంలో గెలిచారు. వీరందరికి కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు విజయకుమార్‌రెడ్డి, దోమ యంపిడివో మహేశ్‌బాబు, ప్రదానోపాధ్యాయులు ఆంజనేయులు బహుతులు అందజేశారు.ఈ కార్యక్రమములో పిజికల్ డైరెక్టర్ సత్తయ్య , వెంకట్‌రాములు,కృష్ణమూర్తి,నర్సిములు,ఉపాధ్యాయులుపాల్గొన్నారు.

### దొంగ రిజిస్ట్రేషన్ చేసుకున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి

శ్రీరంగవరం మాజీ సర్పంచ్ విజయనందరెడ్డి

మేడ్చల్, డిసెంబర్ 10. ప్రభాతవార్త : ఆలయ స్థలాన్ని ఆక్రమించి దొంగ రిజిస్ట్రేషన్ చేసుకున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని శ్రీరంగవరం మాజీ సర్పంచ్ విజయనందరెడ్డి డిమాండ్ చేశాడు. మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇంటి స్థలం కోసం తన సంతకాన్ని ఫోర్జరీ చేసి గ్రామంలోని వెంకటేశ్వర స్వామి ఆలయానికి చెందిన 225 గజాల స్థలాన్ని గ్రామంలోని భూపాల్ అనే వ్యక్తి దొంగ రిజిస్ట్రేషన్ చేసుకున్నాడని తెలిపాడు. ఆ స్థలం తనదేనని చెప్పుకుంటూ ఆక్రమించు కున్నాడని ఆరోపించాడు. గుడి కోసం కేటాయించిన భూమిని ఆక్రమించడమే కాకుండా రిజిస్ట్రేషన్ చేసుకున్న అతనిపై అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశాడు.

## పంచాయతి కార్యదర్శిగా పకీరప్పకు అదనపు బాధ్యతలు

పెద్దేముల్, డిసెంబరు 10, ప్రభాతవార్త: పెద్దేముల్ మండలం మన్‌సాన్‌పల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శిగా పకిరప్పకు అదనపు బాధ్యతలు అప్పగించినట్లు యంపిడిఓ జర్నప్ప తెలిపారు. ఈ సందర్భంగా యంపిడిఓ జర్నప్ప మాట్లాడుతూ ఈ నెల 1వ తేది నుంచి ఎటువంటి సమాచారం, అనుమతులు లేకుండా మన్‌సాన్‌పల్లి పంచాయతీ కార్యదర్శి సుజిత్ కుమార్ విధులకు గైర్హాజర్ అవుతున్నారని అన్నారు. ఈ నెల 8 వ తేదినిర్వహించిన ప్రజాపాలన విజయోత్సవంలో కూడా ఆయన హజరు కాలేదు. గతంలో కూడా సుజిత్ కుమార్ పంచాయతీ కార్యలయాన్ని సందర్శించినదాఖలాలు లేవని గ్రామస్థులు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డికి పిర్యాదు చేశారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు విచారణ చేపట్టగా గతంలో కూడాసుజిత్ విధులకు హజరు కాలేదని, దీంతో ప్రభుత్వ పథకాలను లబ్దిపొందడానికి ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని, అందుకు సుజిత్ స్థానంలో మన్‌సాన్‌పల్లి పంచాయతీ కార్యదర్శిగా పకిరప్పకు అదనపు బాధ్యతలు అప్పగించినట్లు యంపిడిఓ తెలిపారు.

## ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలపై క్రిమినల్ కేసులు



ఘట్‌కేసర్ తహశీల్దార్ కార్యాలయంలో ధరణిపై సమీక్ష నిర్వహిస్తున్న అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి

ఘట్‌కేసర్, డిసెంబర్ 10, ప్రభాతవార్త: ప్రభుత్వభూముల్లో అక్రమ నిర్మాణాలు చేసే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి ఆదేశించారు. ఘట్‌కేసర్ తహశీల్దార్ కార్యాలయాన్ని మంగళవారం ఆయన తనిఖీ చేసి పలు అంశాలపై సమీక్ష జరిపారు. పెండింగ్‌లో ఉన్న ధరణి ధరఖాస్తులు, భూసేకరణ, ప్రభుత్వ భూముల ఆక్రమణలపై ఆయన సమీక్షించారు. ప్రభుత్వ భూములను పరిరక్షించాలని ఎవరైన ఆక్రమిస్తే క్రిమినల్ చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. ఫెండింగ్‌లో ఉన్న ధరణి అప్లికేషన్స్ పరిష్కరించి ముగించాలని చెప్పారు. కీసర ఆర్‌డిఓ సైదులు, తహశీల్దార్ రజిని, నయబ్ తహశీల్దార్ రాజేందర్ తదితరులు ఉన్నారు.

## విద్యార్థులు క్రీడలలో రాణించాలి

-12న సిఎం కప్ ప్రారంభం : ఎంఈఓ శంకర్ రాథోడ్



అత్తాపూర్ డిసెంబరు10,ప్రభాతవార్త : విద్యార్థులు చదవుతో పాటు క్రీడాలల్లో రాణించాలని ఎంఈఓ శంకర్ రాథోడ్ పేర్కొన్నారు.మంగళవారం రాజేంద్రనగర్ సర్కిల్ శివరాంపల్లి జడ్పిహెచ్‌ఎస్ పాఠశాలలో సిఎం కప్ మండల స్థాయి సమావేశం ఎంఈఓ శంకర్ రాథోడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.ఈ మేరకు మండలంలోని ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులతో ఎంఈఓ చర్చించి కబడ్డి,ఖో,ఖో ,వాలిబాల్,యోగ,పరుగుపందేం పోటీలు నిర్వహించాలని పిడిఎస్,పిఈటిల సమక్షంలో నిర్ణయం తీసుకున్నారు.ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ...ఈనెల 12న శివరాంపల్లి జడ్పిహెచ్‌ఎస్ పాఠశాలల సిఎం కప్ పోటీలను ప్రారంభించడం జరుగుతుందని కావున విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభ చాటాలని సూచించారు.క్రీడాలతో విద్యార్థులో స్నేహ సంబంధాలు పెంపొందుతాయని విద్యార్థులు గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ వ్యాయమ ఉపాధ్యాయులు రంగారెడ్డి,గాంగ్య నాయక్, జోనల్ ఇంచార్జి,పిపి.జ్యోతి ,బాలస్వామి రెడ్డి,శ్రీరాం,దేవేందర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్‌ఎంపి వైద్యుల సమస్యల పరిష్కారానికి కృషి

## షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

గ్రామీణ సంఘం నూతన అధ్యక్షుడు రాజును అభినందించిన ఎమ్మెల్యే

షాద్‌నగర్, డిసెంబరు 10 (ప్రభాతవార్త) : గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ప్రాథమిక వైద్యం అందించడంలో ముఖ్య పాత్ర పోషిస్తున్న ఆర్‌ఎంపీ వైద్యుల సంక్షేమానికి కృషి చేస్తామని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తెలిపారు. మంగళవారం షాద్‌నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ధన్వంతరీ గ్రామీణ వైద్యసంఘం నూతన అధ్యక్షుడిగాజి.రాజుఅలియాస్ సిద్ధాపూర్ రాజు ఎన్నికైన సందర్భంగా షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తాము ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఇందుకు స్పందించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు లోబడి మాత్రమే పనిచేయాలని వారికి సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రిస్క్రిప్షన్లు, పరీక్షలు నిర్వహించకూడదని తెలిపారు. ప్రభుత్వంతో చర్చించి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ వైద్యులు నాగుల రాజ్ కుమార్, రఘుపతి, మహేష్, నెహ్రూ పవార్,



ఎమ్మెల్యేను కలిసిన ధన్వంతరీ వైద్యులు

పాండు, అంజయ్య, రవీందర్, రాజు, శ్రీను, కుమ్మరి కనకచారి, వెంకటేష్, ఆంజనేయులు, సుజీత్ సింగ్, యాదగిరి, గణేష్, మహేందర్, బాలకృష్ణ, విజయ్, రవి, మదన్ మోహన్, పాల్గొన్నారు.

## గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలి : ప్రత్యేకాధికారి సంధ్యారాణి

యాచారం, డిసెంబరు 10,ప్రభాత వార్త: యాచారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సీఎం కప్ మండల స్థాయి క్రీడలు (ఆటలు) అట్టహాసంగా మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి సంధ్యారాణి ముఖ్య అతిథులు హాజరై మాట్లాడుతూ..గెలుపు ఓట ములను సమానంగా స్వీకరించాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మూడు రోజులు నిర్వహించనున్న సీఎం కప్ 2024 మండల స్థాయి ఆటలపోటీలు యాచారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలఆవరణలో అట్టహాసంగా ప్రారంభమయ్యాయి అని అన్నారు. బాలబాలికలు ఉత్సాహంగా పాల్గొంటున్నారని అన్నారు.అనంతరం మండల పరిషత్ అభివృద్ధి అధికారి నరేందర్ రెడ్డి హాజరై మాట్లాడుతు..నేటి ఆధునిక కాలంలో విద్యతో పాటు క్రీడలు కూడా చాలా ముఖ్యమన్నారు. క్రీడలు శారీరక దారుడ్యం, మానసిక ఉల్లాసానికి ఉపయోగ మన్నారు.మండల స్థాయి మూడు రోజులు ఆటల పోటీల నిర్వహణ లో భాగంగా మొదటి రోజు 10న వాలీబాల్,11 న కబడ్డిమూడవ రోజులు 12న ఖోఖో నిర్వహించ నున్నట్లు గేమ్స్ కోఆర్డినేటర్ మల్లేష్ తెలిపారు.మొదటి రోజు వాలిబాల్ పోటీలకు బాలుర నుండి పదిహేను జట్లు బాలికల నుండి అయిదు జట్లు పాల్గొన్నార ని తెలిపారు.

ఈ గేమ్స్‌లో పాల్గొనదలిచిన వారు విలేజ్ ఇంచార్జి లేదా పీడీ, పీఈటీ లు ఉదయం 9.30 గం. లకు కు యాచారం హై స్కూల్ గ్రౌండ్ నందు రిపోర్ట్ చేయలన్నారు. కార్యక్రమలో పాఠశాల ఇంచార్జ్ హెడ్ మిస్ట్రెస్ శ్రీదేవి, ఫిజికల్ డైరక్టర్లు శ్రీనివాస్ భాస్కర్ యాదమ్మ శివ, పి ఈ టీ లు జ్యోతి, రాణి, మల్లయ్య, కృష్ణ లు పాల్గొన్నారు.

### నార్సింగి మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవ వేడుకలు

నార్సింగి, డిసెంబర్ 10 ప్రభాతవార్త : రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం నార్సింగి వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవ వేడుకలు నేడు నార్సింగిలో నిర్వహిస్తున్నామని చైర్మన్ కోట వేణు కుమార్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వేడుకలకు అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రులు శ్రీధర్‌బాబు, తుమ్మల నాగేశ్వర్‌రావ్, పొన్నం ప్రభాకర్‌గౌడ్, ప్రభుత్వ చీఫ్‌విప్ పట్నం మహేందర్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యేలు ప్రకాశ్‌గౌడ్, దానం నాగేందర్, కాలె యాదయ్య, రాంమోహన్‌రెడ్డి, రాజ్ ఠాకూర్, ఫహీం కురేషి, మాజీ ఎంపి రంజిత్‌రెడ్డి, కాంటెస్టెడ్ ఎమ్మెల్యే కె.నరేందర్ ముదిరాజ్, ముదిరాజ్ కార్పోరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్, పిసిసి అధికార ప్రతినిధి ముంగి జైపాల్‌రెడ్డి, గండిపేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు క్యాతం అశోక్ యాదవ్, నార్సింగి మున్సిపల్ చైర్ పర్సన్ నాగపూర్ణ శ్రీనివాస్ తదితరులు ముఖ్య అతిథులుగా విచ్చేస్తున్నట్లు వేణుగౌడ్ వివరించారు.

## పంచసహస్రావధాన సార్వభౌమ మేడసానిమోహన్ అష్టావధానం

రవీంద్రభారతి, డిసెంబరు 10 ప్రభాతవార్త : ప్రముఖ సాంస్కృతిక సంస్థ రసమయి ఆధ్వర్యంలో రవీంద్రభారతి ప్రధాన మందిరంలో 11 బుధవారం సాయంత్రం 5.30గంటల నుండి ప్రఖ్యాత పంచ సహస్రావధాన సార్వభౌమ, అపూర్వధారణ చక్రవర్తి డా. మేడసాని మోహన్ 50వ అవధాన జీవిత స్వర్ణోత్సవం-అష్టావధాన ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు, జవహర్ బాలభవన్ పూర్వ డైరెక్టర్ డా. ఎం.కె.రాము మీడియాకు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు, విశ్రాంత ఐఎఎస్ అధికారి డా. కె.వి.రమణాచారి సభాధ్యక్షతన జరగనున్న ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భారతదేశ పూర్వ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యానాయుడు, విశిష్ట అతిథులుగా జస్టిస్ బి.చంద్రకుమార్, ఎం.నరసింహప్ప, బి.లక్ష్మీకాంతం తదితరులు పాల్గొంటారని తెలిపారు. అష్టావధానం పృచ్ఛకులుగా డా. తిరుమల శ్రీనివాసాచార్యులు, డా. టి.గౌరీశంకర్, ఉదయవర్లు, డా. మసన చెన్నప్ప, శంకరనారాయణ, డా. అక్కిరాజు సుందర రామకృష్ణ, డా.సాధన నరసింహాచారి, డా. శరత్‌జ్యోత్స్నారాణిలు పాల్గొంటారని, వ్యాఖ్యాతగా ఎం.కె.ఆర్.ఆశాలత వ్యవహరిస్తారని, అధికసంఖ్యలో అవధాన ప్రేమికులు, ఔత్సాహిక ప్రేక్షకులు విచ్చేసి ఆస్వాదించి విజయవంతం చేయాలని డా. ఎం.కె.రాము కోరారు.

### అత్యుత్తమ ఆకాశవాణి కళాకారిణి శారదా శ్రీనివాసన్

నాంపల్లి, డిసెంబరు 10 ప్రభాతవార్త : ఆకాశవాణికి శ్రోతల్లో తన వాణితో అపారమైన ప్రాచుర్యం తీసుకొచ్చి గొంతులోనే తనరసాలు పలికించిన అత్యుత్తమ నాటి నేటికీ గొప్పకళాకారిణి శారదా శ్రీనివాసన్ అని తెలంగాణ సారస్వత పరిషత్తు అధ్యక్షుడు, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ ఉపాధ్యక్షుడు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అన్నారు. శారదా శ్రీనివాసన్ మహోన్నత కళాకారిణి, ఆమెను రేడియో శ్రోతలు ఎంతగానో అభినందించేవారని స్వాగతోపన్యాసంలో పరిషత్తు ప్రధాన కార్యదర్శి డా. జుర్రు చెన్నయ్య అన్నారు. తెలంగాణ సారస్వత పరిషత్తులోని డా. దేవులపల్లి రామానుజరావు కళామందిరంలో మంగళవారం రాత్రి జరిగిన పరిణతవాణి ప్రసంగం చేస్తూ ఆకాశవాణి ఇచ్చిన అవకాశం వల్ల మహోన్నత రచయితల పాత్రలకు న్యాయంచేసే ప్రయత్నం చేశానని అలనాటి ఆకాశవాణి కళాకారిణి శారదా శ్రీనివాసన్ అన్నారు. వేలసంఖ్యలో నాటకాలు, సంగీత రూపకాలు, కార్మికుల కార్యక్రమం,ముచ్చట్లు, సంస్కృతపాఠం,నవలా పఠనం తదితర కార్యక్రమాలు మంచిపేరు తెచ్చాయన్నారు. రంగస్థలానికి నేను రేడియోకి నీవు అన్న నరసింహారావు ప్రశంస, డా. దాశరథి రంగాచార్య పట్టుబట్టి తన చిల్లరదేవుళ్ళు రేడియో నాటకంలో వేయించిన మంజరి పాత్ర, బాలగంగాధర తిలక్, సుప్తశిల నాటకంలో అహల్య పాత్ర, దేవులపల్లి కృష్ణశాస్త్రి శర్మిష్ట సంగీతరూపకంలో దేవయాని పాత్ర, త్రిపురనేని గోపిచంద్ మేఘసందేశంలో యక్షిణి పాత్ర, మాంచాల నాటకంలో నాయిక పాత్ర బాగా ఖ్యాతినందించాయన్నారు. ప్రఖ్యాత నటులు డా. అక్కినేని నాగేశ్వరరావు, గుమ్మడి వెంకటేశ్వరరావులతో రేడియో నాటకాల్లో నటించే అదృష్టం కలిగిందని శారదా శ్రీనివాసన్ వివరించారు. చివరిగా శివారెడ్డి, చెన్నయ్య, సిల్మానాయక్‌లు ఆమెనుఘనంగా సత్కరించారు.

### అభివృద్ధి పనులపై అధికారులతో కార్పొరేటర్ సమీక్ష

చిక్కడపల్లి డిసెంబర్ 10 (ప్రభాతవార్త): గాంధీనగర్ డివిజన్ లో జరగనున్న అభివృద్ధి పనుల పై గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్ ఏ.పావని వినయ్ కుమార్ మంగళవారం కార్పొరేటర్ కార్యాలయంలో జిహెచ్‌ఎంసి ఇంజనీరింగ్ అధికారులు డిప్యూటీ ఇంజినీర్ గీత, అసిస్టెంట్ ఇంజినీర్ అబ్దుల్ సలామ్ లతో డివిజన్ లో జరుగుతున్నా అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. గాంధీనగర్ డివిజన్ లో కొనసాగుతున్న, పెండింగ్ లో వున్న అభివృద్ధి పై డివిజన్ లోని పార్క్ ల వద్ద ఏర్పాటు చేయాల్సిన ఫెన్సింగ్‌లు, పలుచోట్ల రోడ్ల మరమత్తులు, నూతనంగా ఏర్పాటు చేయవలసిన రోడ్డు నిర్మాణం పనులపై చర్చించారు. అరుంధతీ నగర్ బస్తీ లో మంజూరైన నూతన రోడ్డు నిర్మాణం టెండర్ ప్రక్రియలో వుందని, త్వరలో పూర్తి చేసుకొని పనులు ప్రారంభించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. కార్పొరేటర్ సూచనల మేరకు జరుగుతున్న పెండింగ్ పనులను వేగవంతంగా పూర్తి చేస్తామని అధికారులు తెలిపారు.సమీక్ష లో బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్ , ఇంజనీరింగ్ వర్క్ ఇన్స్పెక్టర్ మహేష్ పాల్గొన్నారు.

## అయ్యప్ప శరణుఘోషతో మారుమ్రోగిన చిక్కడపల్లి

చిక్కడపల్లి డిసెంబర్ 10 ప్రభాతవార్త ; చిక్కడపల్లిలో మంగళవారం సంతోష్‌రెడ్డి గురుస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన స్వామి శరణం అయ్యప్ప మహా పడి పూజతో ఆ ప్రాంగణమంతా అయ్యప్ప శరణుఘోషతో మారుమ్రోగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ పోలీస్ అధికారుల సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ ఎం.రవీందర్ కుమార్ హాజరై పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో టి.జగదీష్ స్వామి, మాధవ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### మఫ్లర్లు,క్యాప్‌లు,స్వెట్టర్లకు భలే గిరాకీ

చార్మినార్,డిసెంబరు 10 ప్రభాతవార్త : చలి కాలంలో ప్రజలు చలి నుంచి రక్షణ కోసం మఫ్లర్లు,క్యాప్‌లు,స్వెట్టర్లు కొనుగోలు చేస్తున్నారు.చలి రోజు,రోజుకు పెరుగుతుండటంతో ప్రజలు రాత్రి వేళల్లో వణికి పోతున్నారు.పాతబస్తీలోని చాంద్రాయణ గుట్ట,బార్కస్,మహ్మద్ క్యాప్ మార్ట్,సంతోష్ నగర్,పటేల్ మార్కెట్,మీర్‌చౌక్ ప్రాంతాలలోని షాపులలో పలు రకాల మఫ్లర్లు,మంకీ క్యాప్‌లు,స్వెట్టర్లు అమ్మకాలు జరుగుతున్నాయి. పాతబస్తీతో పాటు ఇతర ప్రాంతాలకు చెందిన ప్రజలు సైతం ఈ మార్కెట్లల్లో చలి కాలం నుంచి కాపాడు కోవటానికి దుస్తులు కొనుగోలు చేస్తున్నారు.కొనుగోలుదారులతో షాపులు రద్దీగా ఉంటున్నాయి.కాగాస్వ ఛ్చంధ సంస్థలు అనాథలకు పంపిణీ చేయటానికి దుప్పట్లు ఖరీదు చేస్తున్నాయి.రాత్రివేళల్లో చలి ఎక్కువగా ఉన్నందున ప్రజలు ఇంటికే పరిమితమవుతున్నారు.

### జీటీఎస్ దేవాలయంలో హుండీని లెక్కింపు.

యూసుఫ్‌గూడ, డిసెంబర్10, ప్రభాతవార్త : వెంగళరావునగర్ డివిజన్ పరిధిలోని జీటీయస్ దేవాలయంలోని హుండీని లెక్కించారు. మొత్తం హుండీ ఆదాయం రూ.2,82,146 వచ్చినట్లు ఆలయ ఎగ్జిక్యూటివ్ అధికారి గుమ్మడిదల సుధాకర్ తెలియజేశారు. గత రెండున్నర నెలలకు గాను భక్తులు సమర్పించిన ఆదాయంగా తెలిపారు. హుండీ ద్వారా లభించిన ఆదాయాన్ని ఆలయ అభివృద్ధికి దేవాదాయ ధర్మాధాయ శాఖ నిబంధనలకు అనుగుణంగా వెచ్చించడం జరుగుతుందని ఈ.ఓ. పేర్కొన్నారు. ఈ లెక్కింపు కార్యక్రమంలో దేవాదాయ ధర్మాదాయశాఖ ఇన్‌స్పెక్టర్ డి.మధు బాబుతో పాటుగా పలువురు జీటిఎస దేవాలయపూజారులు, పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

చార్మినార్,డిసెంబరు 10 ప్రభాతవార్త : విద్యుత్ మరమ్మతులు కారణంగా ఈ నెల 11వ తేదీ బుధవారం ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటలు వరకు పాతబస్తీలోని ఫలక్‌నుమా యుజిసి, ఫారూఖీనగర్, వట్టేపల్లి, అలియాబాద్, గుంతల్‌షా దర్గా, ఫాతిమానగర్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరాను నిలిపి వేయనున్నట్లు ఫలక్‌నుమా సిబిడి ఏడిఇ అధికారులు తెలిపారు.

## తెలంగాణ తల్లికి పాలాభిషేకం

యూసుఫ్‌గూడ, డిసెంబర్ 10,ప్రభాతవార్త : వెంగళరావునగర్ డివిజన్ పరిధిలోని కృష్ణకాంత్ పార్కు వద్ద బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు తెలంగాణ తల్లికి పాలాభిషేకం చేశారు. జూబ్లిహిల్స్ నియోజక వర్గం శాసన సభ్యులు మాగంటిగోపినాథ్, వెంగళరావునగర్ కార్పోరేటర్ దేదిప్య విజయ్‌కుమార్‌తో పాటు పెద్ద ఎత్తున బీఆర్‌ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొని తెలంగాణ తల్లికి పాలాభిషేకం చేశారుకార్పోరేటర్‌లుదేదిప్యరావు, రాజ్‌కుమాం "పటేల్, నాయకులు విజయ్ ముదిరాజ్, అంబటి రామకృష్ణ, వేణు, సంజీవ్, విజయ్‌సింహా, పాల్గొన్నారు.

## చేనేత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నేతన్న గర్జన

చిక్కడపల్లి, డిసెంబరు 10 ప్రభాతవార్త: తెలంగాణ చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం రాష్ట్ర సదస్సు సుందరయ్య విజ్ఞాన కేంద్రం హైదరాబాదులో వనం శాంతి కుమార్ అధ్యక్షతన జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ శాసనమండలి సభ్యులు చెరుపల్లి సీతారాములు పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో చేనేత కార్మికులు ఉపాధి లేక చేసిన కష్టానికి తగిన ఆదాయం లేక అనేక ఆర్థిక ఇబ్బందులకు గురవుతూ కుటుంబ పోషణ భారమై ఆత్మహత్యలకు ఆకలి చావులకు చేనేత కార్మికులు గురవుతున్నారు గతంలో ఉన్న చేనేత సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం రద్దుచేసి చేనేత కార్మికుల సంక్షేమాన్ని గాలికి వదిలేసింది రాష్ట్ర ప్రభుత్వం విజయోత్సవ సభలు అంటూ ఆర్భాటం చేస్తున్నది చేనేత పరిశ్రమకు కార్మికులకు బడ్జెట్లో నిధులు కేటాయించకుండా యారన్ సబ్సిడీ నేతన్నకు చేయూత పథకాలను రద్దు చేసినందుకా చేనేత కార్మికుల రుణాలు మాఫీ చేస్తానని మాఫీ చేయకుండా కాలయాపన చేయడమా చేనేత సహకార సంఘాలకు ప్రజాస్వామ్యతంగా ఎన్నికలు జరపకుండా నిరక్ష్యంగా వ్యవహరిస్తున్నందుకా విజయోత్సవ సభలు అని అన్నారుచేనేత కార్మికుల సమస్యలు పరిశ్రమ అభివృద్ధి పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న వైఖరికి వ్యతిరేకంగా చేనేత కార్మికులను చైతన్యపరిచి చేనేత ఉద్యమాన్ని ముందుకు తీసుకోవడం కోసం డిసెంబర్ నెలలో చేనేత కార్మిక సంఘాలు వివిధ రాజకీయ పార్టీలతో రౌండ్ టేబుల్ సమావేశం చేనేత కేంద్రాలలో నిరాహార దీక్షలు స్థానిక ఎమ్మెల్యేలకు అధికారులకు వినతి పత్రాలు ఇవ్వడం జనవరి నెలలో రాష్ట్రవ్యాప్తంగా బస్సుయాత్ర నిర్వహించి హైదరాబాదులో నేతన్న గర్జన కార్యక్రమాన్ని చేస్తామన్నారు కలిసివచ్చే వారందరితో ఐక్య ఉద్యమాలను నిర్వహించి చేనేత కార్మికుల ఉపాధి సంక్షేమం అభివృద్ధి కోసం కృషి చేస్తామన్నారు.

## ఆర్యవైశ్య అన్నదాన ట్రస్ట్ కోశాధికారిగా శ్రావణ్‌కుమార్

ఘట్‌కేసర్, డిసెంబర్ 10, ప్రభాతవార్త: శ్రీకాశీ అన్నపూర్ణ వాసవీ ఆర్యవైశ్య నిత్యాన్నదాన ట్రస్ట్ వృద్ధాశ్రమం తిరుపతి శ్రీవారి సన్నిధి భవన కోశాధికారిగా బచ్చు శ్రావణ్‌కుమార్ ఎన్నికయ్యారు. ఘట్‌కేసర్ పట్టణానికి చెందిన శ్రావణ్‌కుమార్‌గుప్త గతంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా పనిచేసి సంఘానికి సేవలు అందించారు. శ్రీవారి సన్నిధి భవన కోశాధికారిగా నియమితులు కాగా తెలుగు రాష్ట్రాలతో పాటు దేశంలో వివిధ ప్రాంతాల నుంచి తిరుపతికి వచ్చే ఆర్యవైశ్య యాత్రికులకు శ్రీవారి మెరుగైన సేవలు అందించడానికి తమ వంతు ప్రయత్నం చేస్తామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ శ్రీవారి సన్నిధి భవన సొసైటీ కోశాధికారిగా ఎన్నికైన సందర్భంగా మంగళవారం ఘట్‌కేసర్ మాజీ వార్డుసభ్యులు బూరుగు చంద్రశేఖర్‌గుప్త శ్రావణ్‌కుమార్‌ను శాలువాతో సన్మానించారు. ఈకార్యక్రమంలో పట్టణ ప్రధానకార్యదర్శి గార్లపాటి వెంకటేశ్వర్లు, మాజీ పట్టణ ప్రధానకార్యదర్శి బుస్సా గోపి, ములుగు రాములు, అందెల నరసింహయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## సంకేపల్లి సగర సంఘం నూతన కమిటి

శంకర్ పల్లి, డిసెంబర్ 10, ప్రభాతవార్త: శంకర్ పల్లి మండలంలోని సంకేపల్లి గ్రామంలో సగర సంఘం నూతన కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆ సంఘం జిల్లా అధ్యక్షులు మర్క సతీష్ సగర సమక్షంలో జరిగిన సమావేశంలో నూతన కమిటీ అధ్యక్షులుగా సందోళ్ళ శ్రీనివాస్ సగర, ప్రధాన కార్యదర్శి గా రావిరాల మోహన్ సగర, కోశాధికారిక గా ఉప్పరి రవీందర్ సగర, ఉపాధ్యక్షులుగా ఉప్పరి సతీష్ సగర, ఉప్పరి వెంకటేష్ సగర, సంయుక్త కార్యదర్శులుగా ఉప్పరి మల్లేష్ సగర, ఉప్పరి దాస్ సగర, కార్యనిర్వాహక కార్యదర్శులుగా ఉప్పరి నర్సింలు సగర, రావిరాల నగేష్ సగర, ప్రచార కార్యదర్శులుగా ఉప్పరి నాగరాజు సగర, ఉప్పరి రాజేందర్ సగర, సలహాదారులుగా ఉప్పరి చంద్రయ్య సగర, ఉప్పరి బాలరాజు సగర, ఉప్పరి సురేష్ సగర, ఉప్పరి బాలయ్య సగర, రావిరాల రామయ్య సగర, ఉప్పరి రామయ్య సగరలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీ ఉప్పర సామాజిక వర్గ ప్రగతితోపాటు విద్య ఉపాధి రాజకీయ రంగాల్లో సగరలను ప్రోత్సహించేందుకు కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మర్క సతీష్ సగరతోపాటు జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుక శ్రీకాంత్ సగర, గ్రామంలోని సగర బంధువులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## బైక్ పైనుంచి జారి పడి మహిళ మృతి

పరిగి డిసెంబర్ 10 ప్రభాతవార్త: బైక్ ఎక్కుతుండగా కాలు జారి, కింద పడి మహిళ మృతి చెందిన సంఘటన పరిగి సమీపం నారాయణపూర్ వాగులో చోటుచేసుకుంది.. వివరాల్లోకి వెళితే లక్ష్మి (38), చౌడాపూర్ మండలం వీరాపూర్ గ్రామం,ఉదయం 9:40 నిమిషాలకు పరిగి మార్కెట్ కు కూరగాయలు అమ్మడానికి వస్తుండగా, మార్గమధ్యలో నారాయణపూర్ వాగు సమీపంలో బైక్ పైనుంచి జారి కిందపడి తలకి బలమైన రక్త గాయం తగిలింది. అంబులెన్స్ సహాయంతో పరిగి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మెరుగైన వైద్యం కోసం పరిగి నుంచి హైదరాబాద్ కి తరలించారు. ఆస్పత్రి కి చేరుకునే లోపే మహిళ మృతి చెందిందని డాక్టర్లు తెలిపారు. పోలీసుల కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు .

### కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసింది

-పరిగి మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి

పరిగి డిసెంబర్ 10 ప్రభాతవార్త: ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చి, తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసిందని పరిగి మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి ప్రభుత్వంపై మండిపడ్డారు.. పరిగి పట్టణంలో తెలంగాణ తల్లికి మహేష్ రెడ్డి పూలమాల వేసి పాలాభిషేకం చేశారు.. అనంతరం మహేశ్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో 1200 మంది ప్రాణాలను పణంగా పెట్టి తెలంగాణను సాధించారని, అలాంటి తెలంగాణలో గత ప్రభుత్వం చేసిన ఆనవాళ్ళు లేకుండా సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చి కొత్త విగ్రహాన్ని ఆవిష్కరించడం విడ్డూరంగా ఉందని మండిపడ్డారు. సంక్షేమ పథకాలకు కూడా సీఎం రేవంత్ రెడ్డి తూట్లు పొడుస్తున్నారని అన్నారు.. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ శ్రేణులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మార్పుకోసం ప్రగతివైపు అడుగులు

-పనులను పరిశీలించిన షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



నందిగామలో ఎంపిడిఓ భవన నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే.

నందిగామ డిసెంబర్ 10, ప్రభాతవార్త : ప్రజలు మార్పు కోరి కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టం కట్టారని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభివృద్ధి ,సంక్షేమం రెండు కళ్ళుగా భావించి రాష్ట్రాన్ని ప్రగతి వైపు పరుగులు పెట్టిస్తున్నారని షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు. మంగళవారం నందిగామ మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న ఎంపీడీవో భవన నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, వచ్చేనెల జనవరి 26 వ తేదీన జాతీయ పతాకాన్ని ఎగురవేసేలా చూడాలని అధికారులకు, కాంట్రాక్టర్లకు సూచించారు. అవసరమైతే రాత్రింబవళ్లు పనిచేసేట్లుగాఏర్పాట్లు చేయాలన్నారు. త్వరలోనే ఎమ్మార్వో భవన నిర్మాణానికి, పక్కనే గ్రంథాలయము, ప్రెస్ క్లబ్ వంటి నిర్మాణాలకు భూమిపూజ చేసే యోచనలోఉన్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌అండ్ బి అధికారి హేమంత్, ఏఎంసి డైరెక్టర్ చాకలి నరసింహులు,కాంగ్రెస్ నేతలు జే సుదర్శన్ గౌడ్, రాయికల్ శ్రీనివాస్, శేఖర్, చిందం నరసింహులు, బొమ్మగల్ల నర్సింలు, కాంట్రాక్టర్ బిక్షపతి, అధికారులు తదితరులు ఉన్నారు.

## సర్వ మానవాళికి సకల శుభాలు కలగాలి

-అయ్యప్పపూజల్లో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



అయ్యప్ప స్వామి దేవాలయంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

నందిగామ డిసెంబర్ 10 ప్రభాతవార్త : లోక కళ్యాణం కోసం అవతరించిన హరిహర పుత్రుడు అయ్యప్ప దీవెనలతో సర్వ మానవాళికి సకల శుభాలు కలగాలని షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పష్టం మంగళవారం నందిగామ అయ్యప్ప దేవాలయంలో కాంగ్రెస్ సీనియర్ నేత జిల్లెల్ల రామ్ రెడ్డి అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన అయ్యప్పకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దైవభక్తితో ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకున్నప్పుడే సంపూర్ణ ఆరోగ్యంతో జీవిస్తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో కొత్తూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హరినాథ్ రెడ్డి, జే సుదర్శన్ గౌడ్, గురు స్వాములు లక్ష్మయ్య యాదవ్, దేపల్లె అశోక్ గౌడ్ , హరి జీవన్ ,తుమ్మల నరసింహులు, మల్లేష్ యాదవ్, నాయకులు రాజశేఖర్, రాయికల్ శ్రీనివాస్ ,జిల్లెల్ల మనోజ్ రెడ్డి, పెంటా రెడ్డి, సత్తిరెడ్డి, కుమ్మరి కృష్ణ పాల్గొన్నారు

### కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మానవ హక్కుల ఉల్లంఘనకు పాల్పడరాదు

: సుక్కా డానియేల్ డిమాండ్

సైఫాబాద్, డిసెంబరు 10 ప్రభాతవార్త: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మానవ హక్కుల ఉల్లంఘనకు పాల్పడకుండా ఐక్యరాజ్య సమితి ఇచ్చిన ఆదేశాల ప్రకారం మానవ హక్కులను ఖచ్చితంగా అమలు చేయాలని నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ సోషల్ జస్టిస్ జాతీయ ఉపాధ్యక్షుడు డాక్టర్ సుక్కాడానియేల్ డిమాండ్ చేశారు. తమ సంస్థ మానవ హక్కులు అమలు కోసం దేశ వ్యాప్తంగా కమిటీలు వేస్తున్నదని, ఇప్పటికే తెలుగు రాష్ట్రాలలో అనేక కమిటీలు వేసి మానవ హక్కులపై ప్రజల్లో చైతన్యం తీసుకువస్తున్నదని ఆయన తెలిపారు. ప్రపంచ మానవ హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం సోషల్ జస్టిస్ కార్యాలయం ఎదుట చలికాలాన్ని దృష్టిలో పెట్టుకుని పేదలకు, అభాగ్యులకు ఉచితంగా రగ్గులు, దుప్పట్లు పంపిణి చేసిన సందర్భంగా ఆయన ప్రసంగించారు. ప్రభుత్వాలు మానవ హక్కులకు సంబంధించిన చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని, చట్టాలను ఉల్లంఘించరాదని డిమాండ్ చేశారు. ప్రతి ఒక్కరూ మానవ సేవను అలవరుచుకుని తోటి మానవులకు సేవలు అందించాలని, మానవ సేవకు అంకితం కావాలని ఆయన పిలుపునిచ్చారు. దోమల్‌గూడ పోలీస్ స్టేషన్ సిఐ శ్రీనివాస్ మాట్లాడుతూ తాము మానవ హక్కుల ఉల్లంఘనకు పాల్పడే ప్రసక్తి లేదని, చట్టాలను గౌరవిస్తూ, అమలు చేస్తామని చెప్పారు.

## సబ్బండ కులాల సంక్షేమానికి బిసి మహాసభ



నియామక పత్రాన్ని అందజేస్తున్న మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్

**షాద్‌నగర్, డిసెంబరు 10, ప్రభాతవార్త:** విద్య, ఉపాధి, వాణిజ్య, రాజకీయ రంగాలలో మన వాటా మనకు దక్కాలని, అందుకోసం బిసి మహాసభ క్షేత్రస్థాయి వరకు కార్యవర్గాన్ని విస్తరింపజేస్తున్నామని, ఇందుకు అందరు కలిసి రావాలని బిసి మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు మెట్టుకాడి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. తెలంగాణ బిసి మహాసభ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు క్యాసెట్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంగళవారం తెలంగాణ బిసి మహాసభ విస్తృత నిర్మాణంలో భాగంగా మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడిని ఎన్నుకున్నట్లు తెలిపారు. సబ్బండ కులాలకు కావాల్సిన అవసరాలను, సంక్షేమాన్ని సాధించుకోవాలంటే సంఘటితంగా పోరాడాలని, అందుకు సమగ్రప్రణాళిక అవసరమని, తెలంగాణ మహాసభ క్షేత్రస్థాయివరకు కార్యవర్గాన్ని నిర్మింపజేయబోతుందని తెలిపారు. సమీపకాలంలో వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో అవకాశం ఉన్నన్ని చోట్ల బిసిలు పోటీచేసి ఒకరికొకరు పరస్పర సహకారం అందించుకోవాలని, ఓటు మార్పిడి చేసుకొని విజయం సాధించాలని, తద్వారా బిసిలు రాజ్యాధికారానికి చట్టసభలలో ప్రవేశించడానికి పునాదిని వేసుకోవడం జరుగుతుందన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిసి మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు మెట్టుకాడి శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మానపాటి ప్రదీప్‌కుమార్ హాజరయ్యారు. అదేవిధంగా రంగారెడ్డి జిల్లా మహాసభ సలహాదారులుగా అందె పైలయ్య, మంగ వెంకటేష్, రంగారెడ్డి జిల్లా కార్యదర్శిగా మాధవాచారి, రంగారెడ్డి జిల్లా యువత విభాగం కార్యవర్గ సభ్యులుగా శ్రీకాంత్‌లను ఎన్నుకున్నారు.

## తెలంగాణ సంస్కృతికి చిహ్నం తెలుగుతల్లి విగ్రహం



విలేకరులతో మాట్లాడుతున్న చిత్రకారులసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రూపం వెంకటరెడ్డి

**ఆమనగల్లు, డిసెంబరు 10, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఆవిష్కరించిన తెలుగుతల్లి విగ్రహరూపం తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా కనిపిస్తుందని చిత్రకారులసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రూపం వెంకటరెడ్డి హర్షం వ్యక్తంచేశారు. సచివాలయ ఆవరణలో డిసెంబరు 9న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆవిష్కరించిన తెలుగుతల్లి విగ్రహరూపం గ్రామీణప్రాంత స్త్రీ ప్రతిరూపంగా కనిపిస్తుందని, విగ్రహ రూపకల్పనలో ప్రముఖ మేధావులు ప్రొఫెసర్ గంగాధర్, ఎంవి. రమణారెడ్డితో పాటు వివిధరంగాల ప్రముఖులతో చర్చించి రాష్ట్ర క్యాబినెట్ తీసుకున్న నిర్ణయమనీ, తెలుగుతల్లి విగ్రహం నాలుగుకోట్ల ప్రజల ఆకాంక్షగా అద్భుతంగా ఉందని కొనియాడారు. క్షేత్రస్థాయిలో కూడా ప్రజలు ఇందుకు స్వాగతిస్తున్నారని వెంకటరెడ్డి తెలిపారు. ఆమనగల్లు పట్టణంలో మంగళవారం ఆయన స్థానిక చిత్రకారులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎటువంటి హంగు, ఆర్భాటంలేకుండా తెలుగుతల్లిని సాధారణ మహిళ రూపంలో ఎంచుకోవడం గర్వంగా ఉందన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలోనే అనేకమంది మేధావులు సాధారణ మహిళగానే తెలుగుతల్లి విగ్రహరూపాన్ని ఎంపికచేసి ప్రదర్శించారని వెంకటరెడ్డి తెలిపారు. నూతనంగా ఆవిష్కరించిన తెలుగుతల్లి విగ్రహంలో పోరాట పటిమ, గ్రామీణప్రాంత పచ్చ అందాలు ఉట్టిపడేలా ప్రతిబింబిస్తున్నాయని వెంకటరెడ్డి కొనియాడారు.

## చూచిరాత పరీక్షలకు విశేష స్పందన



చూచిరాత పరీక్షలు రాస్తున్న విద్యార్థులు

**ఆమనగల్లు, డిసెంబరు 10, ప్రభాతవార్త:** విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడానికి చూచిరాత పోటీపరీక్షలు ఎంతగానో దోహదపడతాయని స్థానిక ఇంచార్జీ ఎంఈఓ పాండు, జ్ఞానవాహిని ఫౌండేషన్ అధ్యక్షుడు రవీంద్రానంద్ అన్నారు. చూచిరాత మూలంగా లోపాలను సరిదిద్దుకునే అవకాశం, పదాలపై పట్టుసాధించే లక్షణాలు విద్యార్థులకు కల్గుతాయని వివరించారు. ఆమనగల్లు పట్టణంలోని వాసవీకళ్యాణ మండపంలో మంగళవారం జ్ఞానవాహిని ఫౌండేషన్ ఆధ్వర్యంలో 12వ సంవత్సరం చూచివ్రాత పరీక్ష పోటీలను నిర్వహించింది. ఆమనగల్లు, మాడ్గుల, కడ్తాల, తలకొండపల్లి మండలాల నుండి ప్రాథమికోన్నత పాఠశాలకు చెందిన 6 నుండి 10వ తరగతికి చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. తెలుగు, ఇంగ్లీష్ మాధ్యమాలలో పోటీలు నిర్వహించగా, దాదాపు 500 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమానికి ఎంఈఓ పాండు ముఖ్య అతిథిగా విచ్చేసి పోటీలను ప్రారంభించారు. జ్ఞానవాహిని ఫౌండేషన్ చేపడుతున్న చూచిరాత పరీక్షల పోటీలు విద్యార్థులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటాయని కొనియాడారు. కార్యక్రమంలో జ్ఞానవాహిని ఫౌండేషన్ అధ్యక్షుడు రవీంద్రానంద్, ప్రధాన కార్యదర్శి లక్ష్మీ నారాయణ, కోశాధికారి కాడిగె సత్యం, ఫౌండర్ రంగారావు, జిహెచ్ఎం రామనాథం, బికుమాండ్ల నర్సింహ్మా, డాక్టర్ శ్రీనివాస్, యాదగిరి, సిరందాసు జగదీశ్వర్, నరసింహ, దంతాల శ్రీనివాస్, ఎన్.సతీష్, ఎన్.సురేష్, మూర్తి, సాయిబాబా, విడియాల ప్రసాద్, కోట రామకృష్ణ, ఉపాధ్యా యులు తదితరులు పాల్గొన్నారు.

## చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి



మాట్లాడుతున్న ఎంపిడివో అపర్ణ

**షాబాద్, డిసెంబరు 10, ప్రభాతవార్త:** విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని ఎంపిడివో అపర్ణ, ఇన్స్పెక్టర్ కాంతారెడ్డి అన్నారు. మంగళవారం తెలంగాణ ఆదర్శ పాఠశాలలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సిఎం కప్ మండల స్థాయి క్రీడాపోటీలను ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ....విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించి ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో లక్ష్మణ్, పిఈటి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# పల్లె దవాఖానలను సద్వినియోగం చేసుకోవాలి

## ఎమ్మెల్యే కాలె యాదయ్య



పల్లె దవాఖానను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాలె యాదయ్య

**నవాబుపేట, డిసెంబరు 10, ప్రభాతవార్త:** పల్లె దవాఖానలను స్థానిక ప్రజలు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని చేవెళ్ళ ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. మంగళవారం మండల పరిధిలోని పులుమామిడిలో పల్లె దవాఖాన నూతన కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొందరు భేషజాలకు పోయి ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్ళి డబ్బులు వృథా చేసుకుంటారని అన్నారు. ప్రభుత్వం హయాంలో నిర్వహిస్తున్న పల్లె దవాఖానల్లో మెరుగైన వైద్యసేవలు లభిస్తున్నాయని చెప్పారు. గతంలో కంటె ప్రస్తుతం సౌకర్యాలు మెరుగయ్యాయని అన్నారు. పులుమామిడిలో ఏర్పాటు చేసిన పల్లె దవాఖాన గ్రామం మధ్యలో అన్ని సౌకర్యాలతో ఉందని గ్రామస్థులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. అనంతరం స్థానిక అంగన్‌వాడి కేంద్రంలో చిన్నారులకు నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. కేంద్రాల నిర్వహణ బాధ్యతాయుతంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో అనురాధ, పిఏసిఎస్ చైర్మన్ పోలీసు రాంరెడ్డి, ఏఎంసి చైర్మన్ గీతాసింగ్, వైద్యాధికారి రోహిత్, గ్రామ ప్రత్యేక అధికారి ప్రసన్నలక్ష్మి, మాజీ సర్పంచ్‌లు భీంరెడ్డి, వెంకటయ్య, మాజీ ఉపసర్పంచ్‌లు విఠల్‌రెడ్డి, నర్సింలు, సుధాకర్, సీనియర్ నాయకులు కందాడ నాగిరెడ్డి, బుచ్చిరెడ్డి, ఇబ్రహీం, జాన్, అమీర్, చంద్రయ్య, గోపాల్‌రెడ్డి, మురళి, తదితరులు పాల్గొన్నారు.

## మేధావుల ఆలోచనపై రాద్ధాంతం ఎందుకు..?



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ జడ్పీటిసి పి.వెంకట్‌రాంరెడ్డి

**షాద్‌నగర్, డిసెంబరు 10, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రజలకు ఆమోదయోగ్యమైన పనులుచేస్తుంటే హర్షించాలి కానీ ద్వేషించకూడదు. ప్రతిపక్షం అంటే సలహాలు, సూచనలు ఇవ్వాలి కానీ తెలంగాణ అస్తిత్వాన్ని అవమానపరిచే విధంగా అభాండాలు వేయకూడదని తెలంగాణ ఉద్యమకారుడు, ఫరూఖ్‌నగర్ మాజీ జడ్పీటిసి పి.వెంకట్‌రాంరెడ్డి సూచించారు. మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మట్లాడుతూ 2014 ఉద్యమసమయం కంటే ముందు పెట్టినటువంటి తెలంగాణతల్లి విగ్రహాలు తప్ప, గడిచిన పదేళ్లలో ఏనాడు కూడా తెలంగాణతల్లి విగ్రహం గురించి కానీ, రాష్ట్రంలో మరెక్కడా కొత్త విగ్రహాలను అధికారికంగా ప్రతిష్ఠించాలనే ఆలోచన కూడా చేయలేదన్నారు. తెలంగాణ ఉద్యమంలో రేవంత్‌రెడ్డి పాల్గొనడమే కాకుండా తనపదవికి సైతం రాజీనామా చేశారని, ఆనాటి అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగాన్ని అడ్డుకున్నారని గుర్తుచేశారు. కాంగ్రెస్ ఎంపీలు పార్లమెంటులో తెలంగాణ ప్రాధాన్యతను, ప్రాముఖ్యతను వివరించి తెలంగాణ రావడానికి ఎంతో కృషి చేశారన్నారు. తెలంగాణతల్లి విగ్రహం కూడా కేవలం కాంగ్రెస్ నాయకుల ఆలోచన మాత్రమే కాదు, కవులు, కళాకారులు, ఉద్యమకారులు, మేధావుల అభిప్రాయం మేరకు రూపొందించి, డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ సచివాలయం ఎదురుగా ప్రతిష్ఠించినట్లు తెలిపారు. అదేవిధంగా ఉద్యమకారులకు, కవులు, కళాకారులకు 300గజాల స్థలంతోపాటు కోటి రూపాయల పారితోషికాన్ని ఇస్తామని ప్రజాపాలన ప్రభుత్వం ప్రకటించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ టి.కరుణాకర్, నక్క బాల్‌రాజ్, దిలీప్ కుమార్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ యాదవ్, అర్జున్ లక్ష్మణ్, మానపాటి ప్రదీప్‌కుమార్, పాల్గొన్నారు.

## ఎస్సీవర్గీకరణపై ఇరువర్గాల వినతులు



కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ నాయకులు

**నవాబుపేట, డిసెంబరు 10, ప్రభాతవార్త:** ఎస్సీ వర్గీకరణకు సంబంధించి అభిప్రాయ సేకరణలో భాగంగా మంగళవారం రంగారెడ్డిజిల్లా కలెక్టర్ కార్యాలయం లో ఏర్పాటుచేసిన వన్‌మెన్ కమిషన్ ఛైర్మన్ షమీమ్ అక్తర్‌కు మండల నుండి మాదిగ రిజర్వేషన్, మాలమహానాడు ఇరువర్గాల నుండి నాయకులు కమిషన్ కు వారివారి అభిప్రాయాలను వేరువేరుగా తెలియజేశారు. వర్గీకరణతోనే మాదిగలు, ఉపకులాల అభ్యున్నతి ఆధారపడి ఉన్నదని మాదిగ రిజర్వేషన్ సమితి నాయకులు, వర్గీకరణకు వ్యతిరేకంగా మాలమహానాడు నాయకులు వారి వినతులను కమిషన్‌కు సమర్పించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయ కులు రవికుమార్‌మాదిగ, కృష్ణమాదిగ, సుధాకర్‌మాదిగ, శివలింగంమాదిగ, నర్సింలు, మాల మహానాడు నాయకులు ఆనందం, శివరాజు, శ్యాంరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ రిజర్వేషన్లను 21శాతంకు పెంచాలి

### మాల సంక్షేమసంఘం జిల్లా అధ్యక్షుడు చొక్కంపేట ఆంజనేయులు

**షాబాద్, డిసెంబరు 10, ప్రభాతవార్త:** ఎస్సీ రిజర్వేషన్లను 18శాతం నుండి 21శాతంకు పెంచాలని మాల సంక్షేమసంఘం జిల్లా అధ్యక్షుడు చొక్కంపేట ఆంజనేయులు అన్నారు. మంగళవారం రంగారెడ్డిజిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎస్సీ వర్గీకరణపై అభిప్రాయ సేకరణలో భాగంగా వన్‌మేన్ కమిషన్ ఛైర్మెన్ షమీమ్ అక్తర్‌ను కలిసి ఈమేరకు వినతిపత్రాన్ని సమర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముందుగా 18శాతంగా ఉన్న ఎస్సీ రిజర్వేషన్‌లు 21శాతానికి పెంచాలని, వెనుకబడిన కులాలలోని ఇప్పటి వరకు రిజర్వేషన్‌లు అందుకొని నిజమైన నిరుపేదలకు పెంచాలన్నారు. ఈకార్యక్రమంలో మాల సంక్షేమసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మన్నెగూడెం వేణుగోపాల్, జిల్లా కార్యదర్శి బురాన్ సురేష్, మల్లేపల్లి శ్రీనివాస్ ఉన్నారు.

## లయన్ వీరేందర్‌రెడ్డికి లయన్స్ క్లబ్ శ్రద్ధాంజలి

**షాద్‌నగర్, డిసెంబరు 10, ప్రభాతవార్త:** న్యాయవాది, ప్రశ్నించే గొంతుక, పోరాట యోధుడు, బడుగు బలహీనవర్గాల పాలిట పెన్నిధి, రాజకీయ దురంధరుడు, లయన్స్ క్లబ్ ప్రథమ అధ్యక్షుడు తాండ్ర వీరేందర్‌రెడ్డి అనారోగ్య పరిస్థితుల్లో మృతిచెందిన కారణంగా ఆయన మృతికి సంతాపంగా లయన్స్ క్లబ్ ఆఫ్ షాద్‌నగర్ టౌన్ అధ్యక్షుడు లయన్ కమ్మదనం సందీప్ ఆధ్వర్యంలో తాండ్ర వీరేందరరెడ్డికి శ్రద్ధాంజలి తెలిపారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యులు కమ్మదనం సుధాకర్, లయన్ శాంతిలాల్ పటేల్, లయన్ డాక్టర్ చందులాల్ రాథోడ్, లయన్ రాంచందర్, లయన్ అశ్విన్ పటేల్, లయన్ బాలబ్రహ్మాచారి, లయన్ శివనాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## అనాథబాలలను చేరదీయడం అభినందనీయం

**గజ్వేల్ టౌన్, డిసెంబరు 10 (ప్రభాతవార్త):** తల్లిదండ్రులను కోల్పోయిన అనాథ బాలలను చేరదీస్తున్న ఎస్‌విసి రోస్ బాల వికాస సేవా సంస్థ సేవలు అభిందనీయమని గజ్వేల్ సివిల్ జడ్జ్ ప్రియాంక, మాజీ ఎఫ్‌డిసి ఛైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. మంగళవారం గజ్వేల్‌లోని ఓ ఫంక్షన్‌హాల్‌లో అనాథ బాలల జన్మదిన వేడుకలను ఎస్‌విసి రోజ్ ఫౌండేషన్ ఛైర్మన్ ప్లవ్‌లి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన గజ్వేల్ సివిల్ జడ్జ్ ప్రియాంక, మాజీ ఎఫ్‌డిసి ఛైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డిలు మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా ఎంతోమంది అనాథ పిల్లలను అక్కున చేర్చుకుంటూ పోషించడంతో పాటు విద్యాబుద్ధులు నేర్పడం గొప్ప విషయమని అన్నారు. నిరుపేదలకు ఆర్థిక సహాయం అందిస్తూ సామాజిక సేవలో చేయూతనందిస్తున్న సంస్థలను వారు అభినందించారు. ఎస్‌విసి రోజ్ ఫౌండేషన్ ఛైర్మన్ ప్లవ్‌లి మాట్లాడుతూ 2001 సంవత్సరంలో సేవా సంస్థ ప్రారంభించి దాతల సహకారంతో ఎంతోమంది అనాథలను చేరదీశామన్నారు. కాగా పలువురు దాతలు తోచిన సహాయం అందించారు.

## ఏకతాటిపైకి వచ్చి హక్కులను సాధించుకుందాం

**షాబాద్, డిసెంబరు 10, ప్రభాతవార్త:** కురుమలు ఏకతాటిపైకి వచ్చి హక్కులను సాధించుకుందామని బిసిసేన జాతీయ అధ్యక్షుడు బర్క కృష్ణ, కురుమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రాపోల్ నర్సింలు అన్నారు. ఈనెల 14న కోకాపేటలో నూతనంగా నిర్మించిన కురుమసంఘం భవనం ప్రారంభోత్సవానికి భారీసంఖ్యలో తరలిరావాలని మంగళవారం షాబాద్‌లో కరపత్రాలను ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... కురుమలు సంఘటితం కావాలని, కురుమలు ఏకతాటిపైకి వచ్చి తమ హక్కులను సాధించుకుందామన్నారు. ఈకార్యక్రమంలో సంఘం జిల్లా సహాయకార్యదర్శి యాదయ్య, మండల అధ్యక్షుడు మద్దూరి పాండు, ఉపాధ్యక్షుడు నారాయణ, నాయకులు కృష్ణ, శివకుమార్, మహేందర్, నరేందర్, ప్రభాకర్, జంగయ్య, శ్రీనివాస్, రవీందర్ తదితరులు ఉన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఉపాధ్యాయినులతో పూర్వ విద్యార్థులు

**షాబాద్, డిసెంబరు 10, ప్రభాతవార్త:** షాబాద్ మండల కేంద్రంలో షాబాద్ జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో 2008-09 విద్యాసంవత్సరంలో చదువుకున్న పూర్వవిద్యార్థులు మంగళవారం షాబాద్‌లోని ఓ ఫంక్షన్‌హాల్‌లో 15 ఏళ్ల తర్వాత కలుసుకుని తీపిజ్ఞాపకాలు పంచుకున్నారు. చిన్నతనంలో ఏర్పడిన స్నేహబంధం ఎప్పటికీ మరిచిపోనిదని, విడదీయరానిదని గుర్తు చేసుకున్నారు. వ్యాపార, ఉద్యోగ, కుటుంబాలరీత్యా ఎక్కడెక్కడో స్థిరపడిన వారు ఒక్క చోటికి రావడంతో ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. ఈరోజు ఎంతో సంతోషంగా ఉందని పూర్వవిద్యార్థులు సందడిగా గడిపారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు పూర్వవిద్యార్థులు, తదితరులు ఉన్నారు.

## సిఎంకప్ పోటీలు ప్రారంభం



సిఎం కప్ పోటీలను ప్రారంభిస్తున్న అధికారులు,నాయకులు

**బొంరాస్‌పేట్, డిసెంబరు 10, ప్రభాతవార్త:** జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల బొంరాస్‌పేటలో సిఎంకప్ పోటీలను పీఏసీఎస్ చైర్మన్ జయకృష్ణ, మండల విద్యాధికారులు హరిలాల్, విజయరామరావు, ఎంపిడిఓ వెంకన్‌గౌడ్ అధ్వర్యంలో ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు మొదటిరోజు కబడ్డీ, ఖోఖో పోటీలను నిర్వహించడం జరిగిందని అందులో కబడ్డీలో మేడిచెట్టుతాండ మొదటివిజేతగా నిలవడం జరిగిందన్నారు. రెండవవిజేతగా బొంరాస్‌పేట్,చౌదర్‌పల్లి,మూడవ విజేతగా కేజీబివి బాపల్లితాండ పాఠశాలలు గెలుపొందడం జరిగింది.అలాగే ఖోఖో పోటీలలో బాలుర విభాగంలో మొదటి విజేతగా దుద్యాల్,రన్నర్‌గా బొంరాస్‌పేట్ పాఠశాలలు,ఖోఖో బాలికల విభాగంలో బొంరాస్‌పేట్,రన్నర్‌గా కేజీబివి విద్యార్థులు గెలుపొందడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎసీ మెంబర్ మల్లేష్,కాంగ్రెస్‌పార్టీ నాయకులు రాంరెడ్డి,ఉపాధ్యాయబృందం తదితరులు పాల్గొన్నారు.

## విప్లవ వీరుడికి ఘన నివాళి



పండగ సాయన్న విగ్రహానికి నివాళులర్పిస్తున్న బిసి మహాసభ నాయకులు

**షాద్‌నగర్, డిసెంబరు 10, ప్రభాతవార్త:** ప్రజావీరుడు, తెలంగాణ రాబిన్ హుడ్, స్వేచ్ఛ, స్వాతంత్ర్యం, సమానత్వం కోసం పెత్తందారీ వ్యవస్థపై రాజీలేని పోరాటం చేసిన పోరాటయోధుడు, బహుజన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపిన సూర్యుడు, సామాజికవేత్త, దార్శనికుడు పండగ సాయన్న అని బీసీ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు మెట్టుకాడి శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మానపాటి ప్రదీప్‌కుమార్‌లు అన్నారు. పండగ సాయన్న వర్ధంతి సందర్భంగా షాద్‌నగర్ పట్టణ కేంద్రంలోని పండగ సాయన్న విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పండగ సాయన్న పేదలకు భూములను తిరిగి పొందడానికి, పెత్తందార్లను ఎదిరించేందుకు సాయుధ పోరాటాలను నిర్వహించారని, పండగ సాయన్నను తెలంగాణ రాబిన్‌హుడ్ అని పిలుస్తా రని తెలిపారు. ఆయన చేసిన సేవలను గుర్తుచేశారు. సాయన్న ఎవ్వరికీ భయపడకుండా, తనప్రాణాలను ఫణంగాపెట్టి ఆత్మగౌరవం కోసం పోరా టాల నాయకత్వ స్ఫూర్తి నేటితరాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయని కొనియాడారు. కార్యక్రమంలో బీసీ మహాసభ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు క్యాసెట్ శ్రీనివాస్, జిల్లా యువత విభాగం అధ్యక్షుడు ఏవీఎం శ్రీధర్ వర్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి కొడిచర్ల యాదయ్య, కార్య నిర్వాహక కార్యదర్శి చెల్లా భరత్, సంస్కృతి విభాగం జిల్లా అధ్యక్షుడు కుతాలి వేణుగోపాల్, ప్రచార ఇంచార్జి ఖ్యాతమోని మల్లేష్ పాల్గొన్నారు.

## క్రీడాకారులలో దాగియున్న నైపుణ్యాన్ని వెలికితీయాలి



పోటీలను తిలకిస్తున్న వైస్‌చైర్మెన్, హెచ్ఎం, పిఈటి, కార్యదర్శి తదితరులు

**పెద్దేముల్, డిసెంబరు 10, ప్రభాతవార్త:** క్రీడాకారులలో దాగియున్న నైపుణ్యాన్ని వెలికితీసేందుకు క్రీడలు ఎంతో దోహదంచేస్తాయని పంచాయతీ కార్యదర్శి సంజీవ్ అన్నారు. మంగళవారం పెద్దేముల్‌మండలం మంబాపూర్ జడ్‌పిహెచ్‌ఎస్‌లో నిర్వహిస్తున్న సిఎం కప్ పోటీలను తిలకించారు. ఈ సందర్భంగా కార్యదర్శి సంజీవ్ మాట్లాడుతూ పల్లెల నుంచి ప్రపంచ స్థాయికి ఎదగాలని, అందుకు విజేతల కోసం రాష్ట్ర ప్రభుత్వం సిఎం కప్ పోటీలను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. గ్రామీణ ప్రాంతాలలో చదువుతో పాటు క్రీడలు కూడా ఎంతో ముఖ్యమని, అందుకు విద్యార్థులు తమ నైపుణ్యాన్ని ప్రదర్శించి అత్యున్నతస్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థులు ఉన్నతస్థానాలకు ఎదిగేందుకు ఉపాధ్యాయులు చొరవచూపాలని అన్నారు. ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించేందుకు సిఎం కప్‌ను ప్రభుత్వం ప్రవేశపెట్టడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో కోటపల్లి మార్కెట్ కమిటీ వైస్‌చైర్మెన్ ఎస్.నారాయన్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, పీఈటి క్రిష్ణయ్య, కాంగ్రెస్ యువనాయకులు మైపూస్, హర్షవర్ధన్‌రెడ్డి, పీటర్ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి



మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న ఎస్.నారాయన్‌రెడ్డి

**పెద్దేముల్, డిసెంబరు 10, ప్రభాతవార్త:** విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని కోటపల్లి మార్కెట్ కమిటి వైస్‌చైర్మెన్ ఎస్.నారాయణ్ రెడ్డి అన్నారు. మంగళవారం పెద్దేముల్‌మండలం మంబాపూర్ జడ్‌పిహెచ్‌ఎస్‌లో మధ్యాహ్న భోజనాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్.నారాయన్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీటితో పాటు మంచిభోజనాన్ని అందించాలన్నారు. ఎప్పటికప్పుడు వంటపాత్రలు శుభ్రంగా ఉంచుకునేవిధంగా చూసుకోవాలన్నారు. తాజా కూరగాయలతో పాటు రుచికరమైన భోజనాన్ని అందించేందుకు నిర్వాహకులు చొరవ చూపాలన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి సంజీవ్, యువనాయకులు మైపూస్, హర్షవర్ధన్‌రెడ్డి, పల్లె అంబరయ్య తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా సిఎం కప్ క్రీడాపోటీలు

**మొయినాబాద్, డిసెంబరు 10, ప్రభాతవార్త:** మంగళవారం మొయినాబాద్ మండలంలో గ్రామాల నుండి ప్రపంచ పోటీలదాక విద్యార్థుల్లో, యువకుల్లో ఉన్న టాలెంట్‌ను వెలికితీసేందుకు రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించిన సిఎం కప్ క్రీడాపోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి, మొయినాబాద్ మండలంలోని అజీజ్‌నగర్‌లో ఉన్న జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల ప్రాంగణములో, చిల్కూర్ గురుకుల పాఠశాలలో చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య చేతుల మీదుగా మండలస్థాయి అధికారులతో ప్రారంభించడం జరిగింది, గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న విద్యార్థులు సిఎం కప్‌తో మీ క్రీడానైపుణ్యతను రాష్ట్ర, జాతీయస్థాయి వరకు కొనసాగించాలని, ఎమ్మెల్యే కాలే యాదయ్య తెలిపారు, నిష్పక్షపాతంగా క్రీడలను నిర్వహించాలని ఆయన అధికారులకు తెలియజేశారు, మంగళవారం నుండి గురువారం వరకు మూడు రోజుల పాటు సిఎం కప్ పోటీలు జరుగుతాయని తెలిపారు, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా క్రీడాపోటీలను నిర్వహించాలని అధికారులను ఎమ్మెల్యే కోరారు, ఈ కార్యాక్రమంలో టిపిసిసి మెంబర్ రాష్ట్ర నాయకులు శాబాద్ దర్శన్, తహశిల్దార్ గౌతమ్‌కుమార్, మాజి ఎంపీటిసి రాంరెడ్డి, ఎంపీవో, వెంకటేశ్వర్ రెడ్డి, క్రీడా నిర్వాహకులు పీఈడీలు, పీఈటీలు ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సైన్స్ ఫెయిర్‌లు నైపుణ్యాన్ని వెలికితీస్తాయి

**షాబాద్, డిసెంబరు 10, ప్రభాతవార్త:** విజ్ఞానప్రదర్శనలు విద్యార్థుల్లో దాగివున్న ప్రతిభ, పాటవాలను వెలికితీయడానికి ఎంతో ఉపకరిస్తాయని షాబాద్ ఎంపీడీవో అపర్ణ, ఎంఈవో లక్ష్మణ్‌నాయక్‌లు అన్నారు. షాబాద్ మండల కేంద్రంలోని బాలుర ఉన్నతపాఠశాలలో విద్యార్థులతో సైన్స్ ఫెయిర్(విజ్ఞాన ప్రదర్శన) కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. విజ్ఞాన ప్రదర్శన కార్యక్రమంలో షాబాద్ బాలుర ఉన్నతపాఠశాల విద్యార్థులతో పాటు తెలంగాణ ఆదర్శపాఠశాల, కస్తూర్బాగాంధీ గురుకుల బాలికల విద్యాలయం, శ్రీసరస్వతి శిశుమందిర్, హోళీ స్పిరిట్ తదితర పాఠశాలల 500మంది విద్యార్థులతో నిర్వహించారు. ఈ ప్రదర్శనలో విద్యార్థులు ప్రయోజనాత్మకమైన అంశాలపై ప్రాజెక్టులు నిర్వహించి, ప్రదర్శించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... తరచూ ఉపాధ్యాయులు విద్యార్థులకు ఇలాంటి విజ్ఞానప్రదర్శన కార్యక్రమాలు నిర్వహిస్తూ, వారిని ప్రోత్సహించాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఎంపీవో శ్రీనివాస్, వెల్సపన్ ఫౌండేషన్ జిఎం సురేఖ, ప్రాజెక్టు మేనేజర్ భద్రయ్య, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు గోవింద్, యామిని, కస్తూర్బాగాంధీ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ కృకుమారి, హోళిస్పిరిట్, సరస్వతి శిశుమందిర్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామీణ వైద్యసంఘం నూతన అధ్యక్షుడి ఎన్నిక

**షాద్‌నగర్, డిసెంబరు 10, ప్రభాతవార్త:**

షాద్‌నగర్ ధన్వంతరీ గ్రామీణ వైద్య సంఘం నూతన అధ్యక్షుడిగా జి.రాజు అలియాస్ సిద్ధాపూర్ రాజు ఎన్నికయ్యారు. పట్టణానికి చెందిన గ్రామీణ వైద్యులు జి.రాజును 155 ఓట్ల మెజార్టీతో గెలపొందారు.

మంగళవారం షాద్‌నగర్ ధన్వంతరీ గ్రామీణ వైద్యుల సంఘం భవనంలో జరిగిన ఎన్నికల్లో జి.రాజు పోటీ చేశారు. ఆయనకు మొత్తం 229 ఓట్లు వచ్చాయి. మరో అభ్యర్థి ఆచారికి 74 ఓట్లు వచ్చాయి. తన సమీప ప్రత్యర్థిపై రాజు 155 ఓట్లతో గెలుపొందడం విశేషం. ఎన్నికల్లో పోటీ చేసిన జనార్ధన్‌కు 15 ఓట్లు, జరంగయ్య రెండు ఓట్లు దక్కించుకున్నారు. మొత్తం 320 ఓట్లు పోలయ్యాయి. ఎన్నికల అధికారులుగా బుచ్చిబాబు, రాజేందర్ సింగ్, పద్మజ, మాతశ్రీ, జానకమ్మ, బాలకృష్ణ, తదితరులు ఉన్నారు. ఈకార్యక్రమంలో వైద్యులు ఆంజనేయులు, వెంకటేష్, గణేష్, నెహ్రూ పవాన్, బాలు నాయక్, రవికుమార్, తిరుపతి, రంగయ్య, నాగుల రాజ్ కుమార్, మహేష్, షాబాద్ అంజయ్య, హాజీ, నాగుల శ్రీనివాస, అంజమ్మ, పద్మజ, కనకచారి, పాల్గొన్నారు.

## కొడంగల్‌లో పండుగ సాయన్న వర్ధంతి

**కొడంగల్, డిసెంబరు 10 ప్రభాతవార్త:**

పేదలు, బడుగు బలహీన వర్గాల కోసం అనేక ఉద్యమాలు చేపట్టిన పండుగ సాయన్న 134వ వర్ధంతిని కొడంగల్‌లో ముదిరాజ్ సంఘం నాయకులు నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో పండుగ సాయన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుల్పించారు.

ఈ సందర్భంగా తెలంగాణా ముదిరాజ్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూర వెంకటయ్య, తాలూకా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు తలారీ శేఖర్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అనేక ఉద్యమాలు చేపట్టిన పండుగ సాయన్న స్ఫూర్తిని ముదిరాజులు ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. రజాకార్ల కాలంలో రజాకార్లను ఎదురించిన వీరుడు పండుగ సాయన్న అంటూ ఆయన బాటలో నడువాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు కంసాన్‌పల్లి కిష్టప్ప, బొంబాయి కుర్మయ్య, చెట్టుకింది సాయిలు, పిట్ల వెంకట్‌రాములు, భీంశప్ప, నాస్కంపల్లి బిచ్చప్ప, ఆశప్ప, కృష్ణయ్య, సాయిలు పాల్గొన్నారు.

